




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 19 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 33 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సమాజ శాంతిని బాధ్యతగా తీసుకోవాలి

హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్



# 10 వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్..



## జపాన్‌తో త్రైపాక్షిక ఒప్పందం

జపాన్ : డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల్లో ప్రపంచ ప్రఖ్యాతి గడించిన ఎన్‌టీటీ డేటా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్‌లు సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్‌ను నిర్మించేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టులతో పాటు, ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడి ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్‌ల నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ శరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో 400 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ నిర్మితమవుతుంది. 25,000 జీపీయూలతో భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్‌కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఈ క్లస్టర్ అందిస్తుంది. తెలంగాణను దేశంలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందుతోంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఆధారిత సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది. ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను 500 మెగావాట్ల వరకు గ్రిడ్ విద్యుత్‌తో, మిగిలినది పునరుత్పాదక శక్తి ద్వారా నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును ఉన్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు.

# రెండో రోజు టోక్యోలో బిజీబిజీ.

## జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం

భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ అధికారిక బృందం భారీ ప్రెజెంటేషన్ ఇచ్చింది. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో నిర్వహించిన భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అధికారిక బృందం హాజరైంది. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా పారిశ్రామిక, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను ఈ వేదికపై సమగ్రంగా వివరించారు. జపాన్ కంపెనీలు పరిశీలించాల్సిన రంగాలపై స్పష్టమైన దృష్టి పెట్టారు.

ఈ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రం. కానీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అంటారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది," అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టోక్యో నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా చూసినట్టు వివరించారు. "ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను," అని




# ఇక మిలిగినవి నాలుగు జిల్లాలే..

## నక్సల్ లొంగిపోవాలని అమిత్‌షా పిలుపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ సాధ్యమైనంత త్వరగా లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు మరోసారి పిలుపునిచ్చారు. 2026 మార్చి 31 కల్లా నక్సల్స్ బెడద నుంచి దేశానికి విముక్తి కలిగించాలనే కృతనిశ్చయంతో కేంద్రం ఉందని స్పష్టం చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులను కోబ్రా కమెండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారని, వారి నుంచి అధునాతన ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నారని అమిత్‌షా తెలిపారు. 11 మంది మావోయిస్టులు కూడా సుక్మా జిల్లా బడేసేటీ పంచాయతీలో లొంగిపోయారని, దీంతో నక్సల్స్ బెడద నుంచి ఆ పంచాయతీకి విముక్తి లభించిందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అమిత్‌షా తెలిపారు.



# ధరణి చట్టంతో రైతుబంధుని కొట్టేశారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**ములుగు, ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పినందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అసెంబ్లీలో భూభారతి చట్టం పెట్టినప్పుడు టిఆర్ఎస్ నేతలు తీరును రాష్ట్ర ప్రజలందరూ పరిశీలించారన్నారు. మీరు చట్టం చేసినప్పుడు ఇలాంటి రెవెన్యూ సదస్సును పెట్టరా..? 2020లో కనీసం రెవెన్యూ సదస్సులో కూడా పెట్టలేని చట్టాన్ని మీరు తెచ్చారని బిఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.


ములుగు జిల్లా వెంకటాపురంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టుని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలు నేడు లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం మంత్రి పొగులేటి మాట్లాడుతూ,



వక్ఫ్' సవరణను వ్యతిరేకిస్తూ నేడు

## బహిరంగ సభ

దారుల్‌సలాం మైదానంలో ఏర్పాట్లు




# హైదరాబాద్‌లో ఒక్కసారిగా మారిన వాతావరణం.



## పలు ప్రాంతాల్లో ఈదురుగాలులలతో కూడిన భారీ వర్షం!

**హైదరాబాద్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం నుంచి ఎండ వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరవాసులను వరుణుడు చల్లబర్చాడు. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మసబ్ ట్యాంక్, మెహిదీపట్నం, అమీర్?పేట్, యూసఫ్?గూడ, క్రిష్ణానగర్, పంజాగుట్ట, బేగంపేట్, ఎర్రగడ్డ, కూకట్?పల్లి, సికింద్రాబాద్, జీడిమెట్ల, పరిసర ప్రాంతాల్లో వాన హోరెత్తిస్తుంది. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. మణికొండ, నార్సింగ్, బండ్లగూడ, నానక్‌రామ్ గూడ, కోకాపేట్‌లో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షంతో పాటు ఈదురుగాలులు వీయడంతో అమాంతంగా ఉన్న రేకుల షెడ్లు, చెట్లు, కరెంట్ పోల్స్ విరిగి పడుతున్నాయి. భారీ వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. సాయంత్రం ఆఫీస్‌లు వదిలే సమయం కావడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

మరో పక్క నగరంలో భారీ వర్షాల పట్ల జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాల కారణంగా విరిగి పడే, చెట్లు, కరెంట్ పోల్స్‌ను పునరుద్ధరిస్తున్నారు. రోడ్లపై భారీగా నీళ్లు చేరే ప్రాంతాల్లో నీటిని తొలగిస్తున్నారు.

# రెండో రోజు టోక్యోలో బిజీబిజీ.

సీఎం రేవంత్ చెప్పారు.

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన పాలన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలంగా ఉందని చెప్పారు. “భారత్–జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించాలి” అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ మాట్లాడుతూ భారత్–జపాన్ మధ్య ఆర్థిక సంబంధాలు గతంలో ఎన్నడూ లేని విధంగా బలపడుతున్నాయని అన్నారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ, “తెలంగాణతో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలన్నదే మా అభిలాష,” అని పేర్కొన్నారు.

ఈ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రధాన ప్రాజెక్టులపై ప్రచార వీడియోలను ప్రదర్శించింది. దేశంలోనే తొలి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీగా హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, అలాగే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన విజన్‌ను ఈ ప్రదర్శన ద్వారా ప్రపంచానికి పరిచయం చేసింది. రోడ్‌షో అనంతరం తెలంగాణ బృందం జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా ముఖాముఖి భేటీలు నిర్వహించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉందని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు.

టోక్యో వాటర్ ఫ్రంట్ సందర్శించిన సీఎం రేవంత్ !

సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు జపాన్ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. అందులోభాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్‌లోని టోక్యో వాటర్ ఫ్రంట్ (%ఱశీఎశీ ఔవతీటతీశీత%) ను సందర్శించింది.



టోక్యో మహానగరం మధ్య నుంచి పారే సుమిదా నది రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేసిన తర్వాత పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.
టోక్యో నగరం మధ్యన జల రవాణాకు అనుగుణంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడం, సుమిదా నది పక్క నుంచి పొడవాటి ఫ్లైఓవర్, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు టోక్యో నగర రూపురేఖలను ఎలా మార్చిందీ ఈ ప్రతినిధి బృందం పరిశీలించింది.
మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం టోక్యో రివర్ ఫ్రంట్‌ను క్షణ్ణంగా పరిశీలించింది.
భారీ పెట్టుబడులు..
కాగా, ఈరోజు రెండు సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి. రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీని స్థాపించడానికి తోషిబా కంపెనీ రూ. 562 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది.

400 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఎన్‌టీటీ డేటా- నెయిసా సంస్థ తెలంగాణలో రూ.10,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది.

# ధరణి చట్టంతో రైతుబంధుని కొట్టేశారు





గతంలో ఉన్న తొమ్మిది లక్షల 50 వేల అప్లికేషన్ల సమస్యలను పరిష్కరించే విధంగా ఈ భూభారతి చట్టం వ్యవహరిస్తుందని తెలిపారు. గతంలో సాగులో రైతులు ఉంటారు కానీ.. పట్టా పాస్ పుస్తకంలో మాత్రం పింక్ షర్టు వెసుకున్న వాళ్ళ పేర్లు పాస్ పుస్తకంలో ఉంటుందన్నారు.

ఇలా రైతుబంధు కొట్టేసేందుకు ధరణి చట్టాన్ని అప్పుడు తీసుకొచ్చారని అన్నారు. మీ భూముల సమస్యలను మహిళలు మంగళ సూత్రాలు అమ్ముకొని హైకోర్టు వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ భారతి చట్టం చేస్తుందని అన్నారు. రెవెన్యూ అధికారులే మీ గ్రామానికి వస్తారు సమస్య అక్కడే పరిష్కరిస్తారన్నారు. గతంలో దొర పెట్టిన పార్ట్ %దీ% లో 18 లక్షల ఎకరాల భూములు పేదలవే ఉన్నాయని, ఎవరో ఒకరు తప్పు చేశారని విఆర్వో వ్యవస్థను తీసేసిన పెద్దమనిషి కేసీఆర్ అంటూ ఎద్దేవా చేసారు.

రెవెన్యూ గ్రామాల్లో వస్తున్న సమస్యలను పరిష్కరించేలాగా రెవెన్యూ అధికారుల నియామకాలు చేపడుతున్నామని.. ఏ చట్టం చేసిన పేదలకు ఉపయోగపడేలాగా ఉండాలని ఆయన అన్నారు. ఒక చట్టం కనీసం 50 ఏళ్ళు 70 ఏళ్ళు ఉండేలాగా ఉంటుందని, 2020లో చేసిన చట్టం 3 ఏళ్లలోనే ఆ చట్టం ముగిసిపోయిందంటే ఆ చట్టం లో ఎంత లోపాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. పేదోడి ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి కళ్ళలో నీళ్లు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల మీదనే ఉందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని నాలుగోడల మధ్యలో రూపొందించారని మంత్రి అన్నారు. వారి అవసరం కోసం ఈ చట్టాన్ని తెచ్చుకున్నారని విమర్శించారు. కానీ, భూభారతి చట్టం ప్రజల మధ్య రూపొందింది ప్రజల కోసం తయారైన చట్టాలని.. మా స్వార్థం కోసం నాయకుల కోసం తయారైన చట్టం భూభారతి కానే కాదని అన్నారు.

ఎమ్మార్వో తప్పు చేస్తే ఆర్డిఓ కి, ఆర్డిఓ తప్పు చేస్తే అడిషనల్ కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ తప్పు చేస్తే కలెక్టర్ కి చెప్పవచ్చు. ఒకవేళ కలెక్టర్ కూడా తప్పు చేస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ట్రిబునల్ కూడా అందుబాటులోకి తేబోతున్నామని అన్నారు. సరిహద్దులతో భూములను రికార్డు చేసేలా ఈ భూభారతి చట్టం రూపొందిందని, సర్వేయర్లు లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు 6000 మంది సర్వేయర్లకు లైసెన్స్ ఇచ్చామని తెలిపారు. ధరణి చట్టానికి నియమ నిబంధనలు లేవు కానీ.. భూభారతి చట్టానికి నియమ నిబంధనలు నియమించామన్నారు. భూభారతి చట్టంలో ఏమన్నా లోపాలు ఉంటే వాటిని సరి చేసుకోవడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి భేషదాలు లేవని, దొరవారి లాగా చేసిన తప్పులు కప్పిపుచ్చుకున్న ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయదని అన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భూభారతి చట్టం అమలులో పైలెట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపురం ఎంపిక చేయడం రెవెన్యూ మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూమి అనేది ఒక ఆత్మబలం, ఒక ఆదాయం.. గత ప్రభుత్వం ధరణి పేరుతో దగా చేసిందని అన్నారు. గతంలో నిజమైన రైతులకు గత ప్రభుత్వంలో పట్టాలు కాకుండా నష్టం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో అధికారులను వాడుకొని బీఆర్ఎస్ నాయకులు వాళ్ల పేరు మీద భూములను ఎక్కించుకున్నా సందర్భాలు ఉన్నాయి. పేదవారిని ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడితే గత పాలకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. ప్రజలకు ఏమి దక్కలో అది దక్కేలా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మంత్రి అన్నారు. మహిళలకు ఇవ్వాల్సిన 3,000 కోట్ల వడ్డీని ఎగకొట్టి పోయారని, అవన్నీ మేము ఇస్తున్నామన్నారు. ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారు? ఎవరు దోచుకున్నారో ఆలోచించండి అంటూ మంత్రి మాట్లాడారు.

ఇదే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. రైతు కోసం ఆలోచించిన అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇప్పటికీ రైతు మనసులో నిలిచిపోయారని ఆవిడ అన్నారు. ధరణి పేరుతో పోర్టల్ పెట్టి రైతుల నోట్లో మట్టి కొట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ ల్యాండ్ సీలింగ్





చట్టాన్ని తీసుకొస్తే.. అలా మిగిలిన భూములన్నిటిని ధరణి పేరుతో నేతలు వాళ్ల పేరు మీద ఎక్కించుకున్నారు.. కేసీఆర్ రైతుల గురించి తప్ప మిగిలిన అన్ని ఆలోచించేవారని వ్యాఖ్యానించారు. రైతులకు సంబంధించిన ఎకరాలకు ఎకరాల భూములు లాక్కున్న ఘనత గత ప్రభుత్వానికి దక్కిందని ఆమె వ్యాఖ్యానించారు.

గతంలో రైతులు కోల్పోయిన భూములను వారికి అందించేందుకే ఈ భూభారతి చట్టం అందుబాటులోకి వచ్చిందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి లో ఎవరికి న్యాయం జరగలేదని అన్నారు. భూభారతి చట్టం అమలులో పుట్టుకొచ్చే దళారుల పైనా అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు. ఏ కొత్త చట్టం తీసుకొచ్చిన కొందరు దళారులు తయారవుతారు.. దళారులను నమ్మకండి నేరుగా ప్రభుత్వ అధికారులకే మీ సమస్యలు తెలపండి.. భూభారతి చట్టం ద్వారా మీ సమస్యలు పరిష్కారం అవడానికి అవకాశం ఉంది.. భూభారతి చట్టంలో డబ్బులకు ఆస్కారం లేకుండా, లంచాలకు చోటు ఇవ్వకండని ఆమె అన్నారు.

## విద్వేష పోస్ట్ లు పెట్టినా .. మాట జారినా కఠిన చర్యలు

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, : శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. రెండు వర్గాలు గాని, గ్రూప్ ల మధ్య గాని, కుల, మతాల మధ్య గాని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా, విద్వేషాలు రెచ్చగొట్టే వాఖ్యలు చేసినా, సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టిన, ఫార్వర్డ్ మెసేజ్ లు చేసిన ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. అలా చేసిన వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు హిస్టరీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని, కులమతాలకు అతీతంగా పండగలు జరుపుకోవాలని ఎస్పీ సూచించారు.




# సమాజ శాంతిని బాధ్యతగా తీసుకోవాలి

సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా ఒక వ్యక్తికి వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు.

మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని పేర్కొన్నారు. సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు, తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు.
ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఇగోలు ఏర్పడి వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని అన్నారు. వివాదాలను సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.న్యాయస్థానాలలో కేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్’ సవరణను వ్యతిరేకిస్తూ నేడు బహిరంగ సభ

హైదరాబాద్, ఏప్రిల్ 18 : వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిరసన బహిరంగసభ నిర్వహించనున్నారు. ఇందుకోసం దారుల్‌సలాంలోని మజ్లిస్ పార్టీ ప్రధాన కార్యాలయ మైదానంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ఈ సభలో ముస్లిం మత సంస్థల నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, వైసీపీపార్టీల ప్రతినిధులు ప్రసంగించనున్నారు. కాగా వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జులై 7వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఏఐఎంపీఎల్‌బీ పిలుపునిచ్చింది.

## ఇక మిలిగినవి నాలుగు జిల్లాలే..

నాలుగు జిల్లాలకే పరిమితం

కాగా, దీనికి ముందు మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లో గురువారం జరిగిన సీఆర్‌పీఎఫ్ రైజింగ్ డే కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం నాలుగు జిల్లాలకే నక్సల్స్ పరిమితమయ్యారని చెప్పారు. ప్రధానమంత్రి చెప్పినట్టుగా 2026 మార్చి 31వ తేదీ కంటే ముందే దేశానికి నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పించేందుకు పట్టుదలగా ఉన్నామని తెలిపారు. ఈ దిశగా జరుపుతున్న పోరాటంలో సీఏపీఎఫ్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 400కు పైగా ఫార్వార్డ్ అపరేషన్ బేస్‌లను సీఆర్‌పీఎఫ్ ఏర్పాటు చేసిందని, దీంతో ఈ ప్రాంతాల్లో 70 శాతానికి పైగా హింసాత్మక ఘటనలు తగ్గిపోయాయని, ఇప్పుడు దీనికి ముగింపు పలకనున్నామని చెప్పారు.

## అత్యాచారయత్నం కాదంటే కాదు రీల్ తీస్తూ

హైదరాబాద్ లోని ఎంఎంటిఎస్ ట్రైన్‌లో అత్యాచారయత్నం వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. అయితే.. ఈ కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. ట్రైన్ లో యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు.

కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి. ఎటువంటి ఆధారాలు ఆమె చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటువంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు



# 6 గ్యారంటీలను అమలు చేయాలి.

**సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బందారు శరత్ బాబు.**
**సిపిఐఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సమస్యల సర్వే.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**
ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం సుభాష్ నగర్ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సర్వేను నిర్వహించారు ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ సుభాష్ నగర్ కాలనీని ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట పనులు సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కేవలం ఫ్రీ బస్సు పథకం మాత్రమే ప్రారంభించి 6 గ్యారంటీని అమలు చేశాను అని చెప్పడం సరైనది కాదని ఎంతోమంది పేదలకు గ్యాస్ సబ్సిడీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు కావటం లేదని ఆరోపించారు. మహిళలకు 2500 ఇస్తామన్న గృహలక్ష్మి పథకం ఎప్పుడు అమలు చేస్తారు స్పష్టమైన తేదీని ప్రకటించాలని అదేవిధంగా ఆసరా పెన్షన్లు 4వేల రూపాయలకు వెంటనే పెంచాలని కోరారు. ప్రభుత్వ నూతనంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం కూడా ఆశించిన స్థాయిలో లేదని ఆ పథకాన్ని కూడా మరోసారి పునర్ సమీక్షించి నాణ్యమైన సన్న బియ్యాని పేదలకు అందించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా పట్టణ వ్యాప్తంగా స్థానిక సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని పట్టణ



వ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై త్వరలో ఆర్డీవో తాసిల్దార్ పంచాయతీ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎస్ డి ఫిరోజ్ శాఖ సభ్యులు కే వసంత ధనలక్ష్మి ఉష మంజుల రమాదేవి దారుగా తదితరులు పాల్గొన్నారు

# దేశంలో కులగణన అడ్డుకోవడానికే అక్రమ కేసులు

## అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 18 /అక్షరం న్యూస్ :**
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు శ్రీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య దేశంలో కులగణన అడ్డుకోవడానికే సోనియా, రాహుల్ పై అక్రమ కేసులు రాహుల్ ని చూసి ప్రధాని మోడీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భయపడుతున్నది దేశవ్యాప్తంగా ఈవీ మిషన్లు కాదు, బ్యాలెట్ పేపర్ కావాలన్న ఏఐసీసీ ప్లీనరీ నిర్ణయానికి బిజెపి భయపడుతున్నది ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలే కాంగ్రెస్ ను గెలిపించుకుంటారు దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉన్నారు.భారతదేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. భారత దేశంలోని అన్ని మతాలను ఏకం చేస్తూ నడవాలన్న కాంగ్రెస్ అభీష్టాన్ని తిరగరాస్తు ముస్లిం సోదరులకు అన్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫు బిల్లును మొన్న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన విషయమే దాన్ని తిరస్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో తీర్మానం చేయడం పట్ల భయభ్రాంతులకు గురై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మీద కేసులు పెట్టడం జరుగుతుంది.రేపటి



నుంచి భద్రాచలం నియోజకవర్గం లో ఏఐసీసీ నిర్దేశించిన జై బాపు జై భీమ్ జై సమేధాన్ కార్యక్రమం, రేపు ఉదయం 9 గంటలకు భద్రాచలం పాత మార్కెట్ కూడలి వద్ద ఉన్న గాంధీ విగ్రహం నుండి భద్రాచలం అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం కొనసాగనుంది.

# భద్రాద్రిలో కదం తొక్కిన ముస్లిం సోదరులు

**వక్ఫు చట్టం నూతన బిల్లుపై మండిపాటు**
**రద్దు చేయాలంటూ డిమాండ్**
**కేంద్ర వైఖరిపై నిరసన**
**భద్రాచలంలో భారీ ర్యాలీ**
**నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొన్న ముస్లిం సోదరులు**
**న్యాయమైన డిమాండ్ కు పలువురు మద్దతు**




**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**
ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వక్ఫు బోర్డ్ చట్టం బిల్లు సవరణ వ్యతిరేకిస్తూ అన్ని మసీద్ కమిటీల ఆధ్వర్యంలో భద్రాచలంలో ముస్లిం సోదరులు కదం తొక్కారు.
భద్రాచలం, దుమ్ముగూడెం, చెర్ల,వెంకటాపురం, వాజేడు మండలాల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు భద్రాచలం తరలివచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్డిఓ



కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ముస్లిం సోదరులు తలపెట్టిన ఈ ర్యాలీకి భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. సిపిఎం,టిఆర్ఎస్ నాయకులు కూడా తమ మద్దతు తెలిపారు. కొత్త వక్ఫ్ చట్టం సవరణపై కేంద్రం వైఖరి నశించాలని, హిందూ,ముస్లిం, క్రిస్టియన్ల ఐక్యత వర్ధిల్లాలని, సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భద్రగిరి మారు మ్రోగేల ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగానికి కూడా తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులకు వ్యతిరేక చట్టాలు తీసుకురావటం జరుగుతోందని విమర్శించారు. అందులో భాగంగానే ఎన్నో ఏళ్లుగా ఉన్న ఒక చట్టాన్ని కూడా సవరించి ఈ దేశంలో వారికున్న తొమ్మిది లక్షల ఎకరాల భూములను లాక్కునే విధంగా పార్లమెంటులో బిల్లు పాస్ చేయడం జరిగిందని, ఇది ముస్లింల చట్టాన్ని హరించే విధంగా ఉందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని పార్టీలు కూడా ముస్లింలకు మద్దతు ఇస్తున్నాయని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్లా షఫీ, అలీ పాషా, అజీమ్, జిందా, సుకూర్, మస్తాన్,అక్బర్, అలీమ్ ఖాన్, రహీం,జాకీర్, ఖాదర్ లతోపాటు దుమ్మగూడెం, చర్ల,వెంకటాపురం మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# మాఫియా కనుసన్నల్లో... అధికారులు..?

**అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు లారీల పట్టివేత...**
**ఠాణా కి చేరకముందే వదిలివేసిన వారు ఎవరు !**
**అర్ధరాత్రి 2గంటలకు పట్టుకున్న మట్టి లారీలపై చర్యలు శూన్యం..**
**అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న ఆ ఆపన్న హస్తం ఎవరు...?**
**దమ్మంటే నా మట్టి లారీల పై కేసు నమోదు చేయండి అంటూ సవాలు విసురుతున్న లారీ యజమాని...**
**అతని వాహనాలు పట్టుకున్న తిప్పలే, వదిలివేసిన తిప్పలే అంటున్న అధికార్లు .**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు /ఎప్రిల్ 18 /అక్షరం న్యూస్ :**
మండల వ్యాప్తంగా, అక్రమ మట్టి ఇసుక తోలకాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. బూర్గంపాడు చుట్టుపక్కల ప్రాంతాలలో ప్రతిరోజు ఎటువంటి అనుమతులు లేకుండా, ట్రాక్టర్ల, లారీల ద్వారా, ఇసుక మట్టి అక్రమ రవాణ యదేచ్ఛగా జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బూర్గంపాడు మండల పరిధిలోని టేకుల చెరువు సీతారామ ప్రాజెక్టు కెనాల్ నుండి గురువారం అర్ధరాత్రి సమయంలో ఐదు టిప్పర్లు పెట్టి అక్రమ మట్టి తోలకాలకు కొందరు వ్యక్తులు తేరలేపారు. ఈ క్రమంలోనే సీతారామ ప్రాజెక్ట్ ఇరిగేషన్ ఏ.ఈ అధికారులు వారి విధి నిర్వహణలో భాగంగా, అక్రమ మట్టి తోలకాల జరుగుతున్నాయి అనే సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మెరుపు దాడులు జరపగా, అక్రమ మట్టి తోలకాలకు వచ్చిన ఐదు టిప్పర్లలో మూడు టిప్పర్లు తో వ్యక్తులు పరారీ కాగా మిగిలిన రెండు టిప్పర్లు ను అక్కడే వదిలేసి డ్రైవర్లు పరారీ అవడం జరిగింది. ఇట్టి విషయాన్ని బూర్గంపాడు పోలీస్ వారికి సమాచారం ఇరిగేషన్ ఏఈ ఇవ్వగా, సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకొని ఇరిగేషన్ ఏ.ఈ తెలిపిన వివరాలను తెలుసుకొని అక్కడినుండి వెళ్లిపోవడం జరిగింది. అర్ధరాత్రి రెండు గంటల సమయం నుండి పట్టుబడిన లారీలతో ఇరిగేషన్ ఏఈ అధికారి అక్కడే మట్టి లారీలకు కాపలా ఉండి మరుసటి రోజు మధ్యాహ్నం సమయం వరకు ఉన్న గాని పట్టుబడిన లారీలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు విఫలం చెందారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టుకున్న మట్టి లారీలను వదిలివేయడం వెనుక రాజకీయ నాయకుల వత్తిళ్లు అధికారుల పై ఉండడంతో వారి విధులను సక్రమంగా చేయకుండాగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే వార్తలు కూడా లేకపోలేదు. మరోవైపు పట్టుబడిన రెండు మట్టి లారీలు మధ్యాహ్న సమయం నుండి యజమాని ఇంటి ముందు దర్శనం ఇవ్వడంతో మండల ప్రజలతో



పాటు, స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇసుక, మట్టి మాఫియా కనసన్నల్లో అధికారులు పనిచేస్తున్నారనే వార్తలు ఈ సంఘటనతో తేలిపోయిందని ప్రజలు బాటంగానే అనుకుంటున్నారు. అక్రమంగా మట్టి తోలకాల్లో పట్టుబడిన రెండు లారీలపై చర్యలు తీసుకునే క్రమంలో , జిల్లా ఉన్నత అధికార్లు స్థానిక అధికారులు పై రాజకీయ వత్తిడి లేకుండ చూడాలి అని ఇటువంటి వారి పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.




## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకాదు.... ముస్లింలపై కక్ష సాధింపులు బిల్లు

**సెక్యులర్ దేశంలో సాధింపు చట్టాలు..**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ -**
వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని రుద్రంపూర్ ముస్లిం మత పెద్దలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మజీద్– ఏ – క్యూబా లో చేతులకు నల్ల రిబ్బన్ పట్టీలు ధరించి ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదు నుండి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మసీద్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర చర్యలను లౌకికవాదులు ఖండించాలని కోరారు. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ భాషిద్ మాట్లాడుతూ..... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర చర్యలను లౌకికవాదులు ఖండించాలని కోరారు. బిల్లును ఉపసంహరించుకోకపోతే ముస్లింలంతా ఉద్యమిస్తారని తెలిపారు.... ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఐ ఎన్ టి యు సి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అమలు చేసిందని, మోదీ ప్రభుత్వం ముస్లిం లను అణగదొకేందుకు ఈ చట్టాలనికి సవరణలు చేయాలని చూస్తున్నదని, దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోను భాయ్, మొహమ్మద్ రఫీ, ఆలం, షమీమ్, మునవర్, అజార్, రహిమత్, ఖాసీం బాబా, షామిమ్మూళ్ళ, ఫహీం, రహీం, అరీఫ్,ఖాసీం, శుక్రు, సోహెల్, అక్రమ్, మదర్ సాబ్, తదితరులు ఉన్నారు.

## వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుకు వ్యతిరేకంగా తుది వరకు పోరాడుతాం... ఉస్మాన్ పాషా .







**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ –:**
మదీనా మస్జిద్ లో శుక్రవారం మొహమ్మద్ అంకుష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సదర్ ఉస్మాన్ మాట్లాడుతూ ముస్లిముల పట్ల కేంద్రం లో ఉన్న బి జె పీ ప్రభుత్వం వైఖరిని ఎండగట్టారు. హిందూ, ముస్లిములకు, క్రిస్టియనులకు మధ్య చిచ్చు పెడుతూ రాజ్యం ఎలుతున్నారు అని రాజ్యాంగ పరి రక్షణ మనందరి బాధ్యత అని, పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ను వెంటనే రద్దు చేయక పోతే ఉద్యమ బాట తప్పదని హెచ్చరించారు. జిల్లా ముస్లిం జె ఏ సీ ఆధ్వర్యంలో ఈనెల 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ పాషా, మొహమ్మద్, యాకూబ్ పాషా, జానీ, ఖాజా, గౌస్, అలిమ్, గోరే, మక్బూల్, ముబీన్, హాజి, అన్మోల్ అహ్మద్ రజా మరియు మస్జిద్ ముసల్లీలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**(పెద్దపల్లి ఏప్రిల్ 18)(అక్షరం న్యూస్)**
సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం ముందు గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ప్లినరి పొస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తేదీ 21-04-2025 సోమవారం సికింద్రాబాద్ సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశము జరుగును కాబట్టి ఈ సమావేశము ఉదయము 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడును ఇట్టి కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం లోని తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద
ఎత్తున తరలివచ్చి ప్లీనరీ నీ విజయవంతం చేయగలరని అన్నారు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను ప్రజా ప్రభుత్వము వెంటనే అమలు పరచాలని కోరుచున్నాము ఉద్యమకారులకు 250 గజాల స్థలము మరియు 25 వేల రూపాయల పెన్షన్ మరియు సంక్షేమ బోర్డు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వగలరని ప్రభుత్వాన్ని కోరడంకోసం ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి కథార కళాధర్ రెడ్డి ఉత్తర తెలంగాణ పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ మరియు తొగరి స్వామి కొవ్వూరి బానేష్ సముద్రాల తిరుపతి ఆరెంల ప్రకాశ్ విష్ణు భక్తుల సారయ్య సిద్ధం మోహన్ తదితరులు పాల్గొన్నారు



# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి...

**మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం..**
**నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి...**

**రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.**









భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 18 / అక్షరం న్యూస్ -
: నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షింస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్హావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు . ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హేంకుబాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంద్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుంచి ఆర్ధిక తోడ్పాటు హర్షణీయం..

**సిఎంఆర్ఎఫ్ మంజూరీపై ప్రభుత్వం పునసమీక్షించాలి..**
**ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి..**
**256 మందికి లబ్ధిదారులకు రూ.1.56కోట్ల విలువచేసే చెక్కులు అందించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ -::
అత్యవసర పరిస్థితిలో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకొని ఆర్ధికంగా నష్టపోయిన పేదలకు అదేవిదంగా ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్ధికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్ధిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 170 మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 69.50లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 86 మంది కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.86.86లక్షల విలువైన చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం మంజూరు మరింత వేగవంతం చేయాలనీ, రూ.60వేల సీలింగ్ విధానాన్ని రద్దు చేసి పూర్తి ఖర్చులను లబ్దిదారులకు అందించాలన్నారు. ఆడబిడ్డలకు వివాహం చేసి ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలని కల్యాణ లక్ష్మి-షాదిముబారక్ పథకం ఆసరాగా నిలుస్తోందని, ఈ పథకం అమలులో సాంకేతిక లోపాలను సరిచేసి ధరఖాస్తుదారులందరికి అందించాలని, ఎన్నికల హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం నుంచి అర్ధక సాయంపొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, కొత్తగూడెం డిప్యూటీ తహసీల్దార్ అంజద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, పిఏ సురేష్, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, వంగ వెంకట్, జి.వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, ఎస్ కె ఫహీమ్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, రమణమూర్తి, లగడపాటి రమేష్, మిర్యాల రాము, రాంబాబు, ఖయూమ్, శ్రావణ్, అంకుస్ తదితరులు పాల్గొన్నారు.


# వక్ఫ్ సవరణ చట్టం ను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయవద్దు : యంఏ. రజాక్


**అహలే సున్నత్వల్ జామాత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డు ద్వారా విన్నపము.**





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ -
: అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కొత్తగూడెం జామియ మసీద్ లో శు క్రవారం జరిగిన పోస్ట్ కార్డ్ ఉద్యమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఛైర్మన్ యం.ఏ.రజాక్ కార్యక్రమన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, ఈ రాజ్యాంగ వ్యతిరేకమైన చట్టం ను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయవద్దు అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులు రాసి తమా అవేదనను వ్యక్తం చేశారు. జమ్మా నమాజ్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు, షేక్ అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జామియ మసీద్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, అద్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ ఇస్మాయిల్ రైల్వే, మహమ్మద్ నీసార్, మహమ్మద్ షఫీ, షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ అక్తర్ పాషా, మోయిన్, యం.ఏ. రహమాన్, మరియు అధిక సంఖ్యలో ముస్లిం లు తదితరులు పాల్గొన్నారు.




# మిస్ వరల్డ్ పోటీల్లో చేనేత అందం!

**తెలంగాణ చేనేత కళను ప్రపంచానికి చాటేందుకు ప్రభుత్వం కసరత్తు**
**పోటీల్లో రాష్ట్ర చేనేత వస్త్రాలను ధరించనున్న సుందరీమణులు**
**పోచంపల్లికి పోటీదారులు, ఐరోపా దేశాల ప్రతినిధులు**
**పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 15న పర్యటన**
**గొల్లభామ కాటన్, గద్వాల్ సిల్క్, నారాయణపేట వస్త్రాల ప్రదర్శన**
**యాదగిరిగుట్టకు మరో బృందం.. అతిథులకు బహుమతులుగా చేనేత వస్త్రాలు**



హైదరాబాద్,: హైదరాబాద్ వేదికగా జరగనున్న 72వ ప్రపంచ అందాల పోటీలను తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా తెలంగాణ చేనేత వస్త్రాలను ఫ్యాషన్ ప్రపంచానికి మరింత చేరువ చేసి.. నేతన్నలకు అండగా నిలిచేందుకు ప్రణాళికలు చేస్తోంది. ఇందులో భాగంగా ఫ్యాషన్ ప్రపంచానికి ప్రతీకగా నిలిచే ఐరోపా దేశాల ప్రతినిధులతో పోచంపల్లి వస్త్రాలను ధరింప చేసి.. ఆ వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని అనుకుంటుంది. మే 7 నుంచి 31 వరకు జరిగే అందాల పోటీల్లో 140 దేశాల నుంచి పోటీదారులు పాల్గొంటారు. అందాల పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలే హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. అయితే, ఈ పోటీలకు వచ్చే ఐరోపా దేశాల ప్రతినిధులు, పలువురు పోటీదారులను రాష్ట్ర ప్రభుత్వం మే 15న పోచంపల్లికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. వారితో పోచంపల్లి చేనేత వస్త్రాల ధరింప చేసి, వాటిని ప్రమోట్ చేయించాలని అనుకుంటుంది. ఇందుకోసం పోచంపల్లి చేనేత కళాకారులతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించనుంది. స్థానిక చేనేత కళపై అతిథులకు అవగాహన కల్పించడమే కాక ఆయా వస్త్రాల ప్రత్యేకతలను తెలియజేయనుంది. ఆ ప్రతినిధులు స్థానిక చేనేత కళాకారులతో మాట్లాడడానికి భాషాపరమైన సమస్యలు లేకుండా ట్రాన్స్‌లేటర్లను కూడా సిద్ధం చేస్తుంది. అలాగే, గద్వాల్ సిల్క్, సిద్దిపేట దగ్గరలోని గొల్లభామ కాటన్, నారాయణపేట వస్త్రాలకు సంబంధించిన స్టాల్స్‌ను కూడా పోచంపల్లిలో ఏర్పాటు చేస్తుంది. పోచంపల్లి పర్యటనకు వచ్చిన వారంతా ఈ స్టాల్స్‌ను కూడా సందర్శిస్తారు. ఆయా స్టాల్స్‌లో ప్రదర్శించే వస్త్రాల విశేషాలు కూడా విదేశీయులకు అర్థమయ్యేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ పర్యటన అంతా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరగనుండగా.. విదేశీ అతిథుల కోసం పోచంపల్లిలో తెలంగాణ జానపద కళా ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

పోటీల్లో చేనేత థీమ్ !

మిస్ వరల్డ్-2025 పోటీల్లో చేనేత థీమ్ ప్రత్యేకంగా నిలవనుంది. పోటీలో భాగంగా నిర్వహించే ఫ్యాషన్ రౌండ్, సాంస్కృతిక ప్రదర్శనలు, ఇతర కార్యక్రమాల్లో పోటీదారులు తెలంగాణ చేనేత వస్త్రాలను ధరించనున్నారు. ఇందుకోసం సంప్రదాయ, ఆధునిక డిజైన్‌ల కలయికగా చేనేత వస్త్రాలను సిద్ధం చేస్తున్నారు. అలాగే, మిస్ వరల్డ్ టాప్ మోడల్ అండ్ ఫ్యాషన్ ఫినాలేలో కూడా చేనేత వస్త్రాలను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు.

చేనేత వస్త్రాలు ధరించి నృసింహుడి దర్శనం

ప్రపంచ అందాల పోటీల్లో పాల్గొనే వివిధ దేశాల ప్రతినిధులతో కూడిన ఓ బృందం యాదగిరిగుట్టపై ఉన్న లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనుంది. ఆ బృందమంతా చేనేత వస్త్రాలు ధరించి స్వామివారిని దర్శించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అంతేకాక, అతిథులకు బహుమతిగా కూడా చేనేత వస్త్రాలనే ప్రభుత్వం బహుకరించనుంది. ఇందుకోసం ప్రత్యేకంగా చేనేత వస్త్రాలను తయారు చేయిస్తుంది. కాగా, పోచంపల్లి వెళ్లే యూరప్ బృందం, యాదగిరిగుట్టకు వెళ్లే మరో ప్రతినిధి బృందం ధరించే చేనేత వస్త్రాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా వీడియో ఆల్బమ్ రూపొందిస్తుంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ చేనేత కళకు మరింత ప్రాచుర్యం లభించి నేతన్నకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వ ఆలోచన.

# అవును.. అంబేడ్కర్ భగవంతుడే!

**రాముడు, అల్లా, యేసు తర్వాత ఈ దేశ ప్రజలకు అంబేడ్కర్, మహాత్మాగాంధీ, నెహ్రూ దేవుళ్లే**
**అంబేడ్కర్ వల్లే ప్రధానిగా మోదీ, హెూంమంత్రిగా షా ఉన్నారు**
**రాహుల్ రాజ్యాంగాన్ని ఆరాధిస్తే.. మోదీ, షా అవమానిస్తున్నారు**
**త్వరలోనే సంగారెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తా**
**జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ర్యాలీలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సంగారెడ్డి : "అంబేడ్కర్ ఏమైనా భగవంతుడా అంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆయన్ను కించపరిచాడు. అవును అంబేడ్కర్ ముమ్మాటికీ భగవంతుడే. శ్రీరాముడు, అల్లా, యేసు తర్వాత ఈ దేశ ప్రజలకు అంబేడ్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ దేవుళ్లే" అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో శుక్రవారం ఆయన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగంలో అంబేడ్కర్ కల్పించిన ఓటు హక్కుతోనే ఇప్పుడు ప్రధానిగా మోదీ, హెూంమంత్రిగా అమిత్ షా పని చేస్తున్నారని చెప్పారు.
వీరిద్దరూ రాజ్యాంగాన్ని అవమానిస్తుండగా.. రాహుల్‌గాంధీ రాజ్యాంగాన్ని ఆరాధిస్తున్నారని గుర్తుచేశారు. అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు అమిత్ షా, బీజేపీ నేతలు బేషరతుగా క్షమాపణలు చెప్పేదాకా కాంగ్రెస్ పోరాటం ఆగదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని త్వరలోనే సంగారెడ్డికి ఆహ్వానిస్తానని జగ్గారెడ్డి చెప్పారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల అవసరాలు నెరవేరేలా సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ర్యాలీలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్.



**వికారాబాద్, ఏప్రిల్ 18,అక్షరం న్యూస్:**
టయోటా బ్రాండ్ కు చెందిన కార్లను గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలనే ఆలోచన చేయడం అభినందనీయమని లివికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ ల్లో ఏర్పాటు చేసిన లిటయోటా కార్స్ గ్రామీణ మహోత్సవంలి కార్యక్రమాన్ని మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టయోటా సంస్థ నిర్వాహకులకు అభినందన తెలిపారు. ఈ సందర్భంగా జీఎం చిట్టిబాబు మాట్లాడుతూ.. సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉన్నవారు ఒక్క రూపాయి డౌన్ పేమెంట్ చెల్లించి టయోటా వాహనాన్ని సొంతం చేసుకోవచ్చని అన్నారు. 18, 19 తేదీలు రెండు రోజులు అందుబాటు ఉండే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, వికారాబాద్ పట్టణ ప్రముఖులు బస్వరాజ్, గోవర్ధన్ రెడ్డి,లవ కుమార్ , తస్వర్ అలీ, హఫీజ్, జనార్దన్ రెడ్డి, జబ్బర్, బషీర్ , టయోటా జీఎమ్ చిట్టిబాబు, మార్కెటింగ్ మేనేజర్ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం..

### వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరు పల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శ్రీ ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ గారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ౧ రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు. ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు. నేను ఎమ్మెల్యే అయినా తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొనడం జరిగింది ఈ నాలుగో పసలకు కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యము నుంచి క్వింటాలను 10నుంచి 15 కిలోల వరకు కొత్తబెట్టి రైతన్నను ఇబ్బందికి గురి చేశారని అన్నారు. ఈ నియోజకవర్గం ఈ వేసంగి లో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తరచూ పరీక్షలు చేయించుకొని మూత్రపిండ వ్యాధిని, డయాలసిస్ను నివారించుకోండి

### డాక్టర్ కే గురునాధరావు...





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**
శుక్రవారం ఖమ్మం సిటీ లోని శ్రీరామ్ కిడ్నీ సెంటర్లో విశ్రాంత పోలీసు అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ మరియు ఉపాధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. సీనియర్ మూత్ర అవయవ శస్త్రచికిత్సా నిపుణులు డాక్టర్ కే. గురునాధరావు ఉచిత పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని, తరచూ పరీక్షలు చేయించుకుని కిడ్నీ వ్యాధిని నివారించవచ్చని. సాధారణంగా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిని నయము చేయలేమని కానీ మనం దానిని ముందుగానే గుర్తిస్తే దాని పురోగతికి కళ్లెం వేయవచ్చని, మూత్రపిండ మార్పిడి లేదా డయాలసిస్ ను నివారించ

# ఎన్ టి పి సి. బోర్డు ఇండిపెండెంట్

## డైరెక్టర్ గా అనిల్ కుమార్ త్రిగుణాయత్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
విద్యుత్ ఉత్పత్తి తో పాటు ఇతర రంగాల్లో విస్తరిస్తున్న ఎన్ టి పి సి లిమిటెడ్ కు గురువారం కంపెనీ బోర్డులో అనిల్ కుమార్ త్రిగుణయత్‌ను అదనపు డైరెక్టర్ (స్వతంత్ర డైరెక్టర్)గా కేంద్ర ప్రభుత్వ నియమించింది. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులను నోటిఫికేషన్ చేసిన తేదీ నుండి లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు, ఏది ముందు అయితే అది అమలులోకి వస్తుందని బోర్డు ఏప్రిల్ 17, 2025న బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నది. త్రిగుణాయత్ ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారి. ఆయన కోట్ డి'ఐవోయిర్, బంగ్లాదేశ్, మంగోలియా, అమెరికా, రష్యా, స్వీడన్ మరియు నైజీరియా, లిబియా మరియు జోర్డాన్‌లలో భారత మిషన్లలో పనిచేశారు. త్రిగుణాయత్ కు కంపెనీలోని మరే ఇతర డైరెక్టర్ తోనూ సంబంధం లేదు. ఈ పదవిలో ఆయన ఏడాది పాటు కొనసాగుతారు. రాయబారి అనిల్ త్రిగుణాయత్ రిటైర్డ్) భారత విదేశాంగ సేవలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన కోట్ డి'ఐవోయిర్, బంగ్లాదేశ్, మంగోలియా, యు ఎస్ ఏ, రష్యా, స్వీడన్, నైజీరియా, లిబియా మరియు జోర్డాన్‌లలో భారత మిషన్లలో పనిచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖలో ఆయన ఆర్థిక, పశ్చిమాసియా %ఊ% ఉత్తర ఆఫ్రికా మరియు కాన్సులర్ విభాగాలలో పనిచేశారు. న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖలో గల్ఫ్ %ఊ% హజ్ విభాగాలకు డైరెక్టర్ జనరల్/జాయింట్ సెక్రటరీగా కూడా ఆయన పనిచేశారు. ఆ తర్వాత, త్రిగుణాయత్ మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో రాయబారి హోదాలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌గా పనిచేశారు. మే 2016లో పదవీ విరమణకు ముందు, ఆయన జోర్డాన్ మరియు లిబియాకు భారత రాయబారిగా మరియు మాల్టాకు హైకమిషనర్‌గా (జూన్ 2012 – మే 2016) పనిచేశారు. ఆయన ఆగ్రా/కుమావోన్ విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో రష్యన్ చరిత్ర, సంస్కృతి మరియు భాషను కూడా అభ్యసించారు. విజిటింగ్ ఫెలోగా ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో "%ఔూ% మరియు రీజినల్ ట్రేడింగ్ బ్లాక్స్" పై పరిశోధనలు కూడా నిర్వహించారు. ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్/ఢిల్లీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌తో పాటు ఆక్స్‌ఫర్డ్ మరియు కేంబ్రిడ్జ్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యుడు మరియు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ డిప్లొమాట్స్ (మాజీ రాయబారులు) కార్యదర్శి. ఆయన బ్రస్సెల్స్‌లోని ఇంటర్నేషనల్ ట్రేడ్ కౌన్సిల్ గౌరవ సభ్యుడు కూడా. సంఘర్షణ ప్రాంతాలలో జాతీయ ప్రయోజనాలను భద్రపరచడం, వాణిజ్యం మరియు పెట్టుబడులను ప్రోత్సహించడం అలాగే ఆర్థిక దౌత్యం ఆయన ప్రత్యేక ఆసక్తి ఉన్న రంగాలు. భారతదేశ స్నేహితులు మరియు శ్రేయోభిలాషుల పెద్ద నెట్‌వర్క్ మరియు సంప్రదింపు స్థావరం కారణంగా మధ్యప్రాచ్యం, ఆఫ్రికా మరియు రష్యాలో పరిణామాలు ఆయన ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం సమయోచిత అంశాలపై కథనాలు మరియు మీడియా వ్యాఖ్యానాలను అందించడమే కాకుండా, ఆయన ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ లో ఆఫ్రికా మరియు మధ్యప్రాచ్యంతో వాణిజ్యం మరియు పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఒక కమిటీని నడిపిస్తున్నారు. ఆయన బ్రిక్స్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు గౌరవ సలహాదారుగా మరియు వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో విశిష్ట సభ్యుడిగా కూడా ఉన్నారు, పీస్‌ఫుల్ మైండ్ ఫౌండేషన్ బోర్డు సభ్యుడిగా కూడా ఉన్నారు. రాయబారి త్రిగుణయత్, ప్రపంచవ్యాప్తంగా మతాంతర సామరస్యం, సంభాషణ మరియు శాంతికి దోహదపడటానికి సంబంధించి, యూనిటీ ఎర్త్ వంటి వివిధ అంతర్జాతీయ సంఘాలు మరియు నెట్‌వర్క్‌లతో కూడా అనుబంధం కలిగి ఉన్నారు, ఎందుకంటే దౌత్యం యొక్క ప్రాథమిక విధి శాంతిని నిర్ధారించడం అని ఆయన విశ్వసిస్తారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సన్నపు బియ్యం పథకం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

### ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంలి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో శుక్రవారం పేద కుటుంబ సభ్యులతో కలిసి. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం రేషన్ ఇవ్వడంతో పేద ప్రజల మనోభావాలు ఏ విధంగా ఉన్నాయని తెలుసుకోవడానికి ఆయన గ్రామంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న వారి ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి గౌరవ ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం. తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42% రిజర్వేషన్. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మోసిన వైరా మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18/ వైరా (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా కేంద్రంలోని. శిలువ మార్గము క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ బహిరంగ సిలువ మార్గమునకు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని క్రైస్తవుల తో కలసి సిలువ ఎత్తుకొని కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి పాపాలను ఆయన తనపై వేసుకుని సిలువ మరణం పొందారని అన్నారు. ఏసుప్రభు చూపినటువంటి శాంతి , దయ , కరుణ , సేవ మొదలగు గుణాలను ఆయన మానవాళికి అందించారని తెలిపారు. అంతేకాకుండా ఎవరైతే పేదలకు సహాయం చేస్తారో అక్కడ నేను ఉంటాను అని. ఇతరులకు చేసే సహాయం నాకే సహాయం చేసినట్టే అని ఆయన అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, బీఆర్ ఎస్ నాయకులు మద్దెల రవి అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పారిశ్రామిక ప్రాంత కార్మికులందరూ పాల్గొనాలి...

### జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా ముమ్మర చైతన్య కార్యక్రమాలు –మే 1న అన్ని పరిశ్రమలకు సమ్మె నోటీసులు... బాబర్ సలీం పాషా






జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిలా అక్షరం న్యూస్
మే 20న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన భారతదేశ సార్వత్రిక సమ్మెలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వేలాదిమంది కాంటాక్ట్ కార్మికులు, పర్మినెంట్ ఉద్యోగులు పాల్గొనాలని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున ఐఎన్టియుసి జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా కోరారు. శుక్రవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కడారి సునీల్ ఏఐటీయూసీ, విశ్వనాథ్ ఐ ఎఫ్ టి యు, ముత్యంరావు సిఐటియు, ఈ నరేష్ ఐ ఎఫ్ టి యు, తోకల రమేష్ ప్రగతిశీల కార్మిక సంఘం వేముల కృష్ణయ్య ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ భూమల చందర్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఈ విధానాలను తిప్పికొడుతూ ఇప్పటికీ 12 సార్లు దేశవ్యాప్త సమ్మె కొనసాగిచామని వారు తెలిపారు. కార్మికులకు రైతులకు ప్రజలకు అనుకూలమైన విధానాలు అనుసరించాల్సిన పార్టీలు అధికారంలోకి రాగానే పెట్టుబడిదారుల పంచన చేరుతున్నాయని బిజెపి ఇంకో రెండు అడుగులు ముందుకేసి కార్మిక చట్టాలను సవరించిందని వారు వివరించారు 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికులకు ఊపిరి స్వల్పకుండా కట్టు బానిసలుగా మార్చే విధానాలు కొనసాగిస్తుందని అన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న పనిగంటలను కూడా పెంచడానికి ప్రయత్నిస్తున్నదని జీతాల పెంపులో ధరలు తగ్గింపులో మాత్రం ఆసక్తి చూపడం లేదని వారు విమర్శించారు. పారిశ్రామిక రంగాన్ని అధోగతి పాలు చేసి కార్మికులను రోడ్డున పడేసి ఈ ప్రభుత్వాలు ఏం సాధిస్తాయని వారు ప్రశ్నించారు చాలీచాలని జీతాలతో వారం కూలీగా మార్చడానికి ఈ ప్రభుత్వాలు కార్మికులను ఆ దిశగా నడిపిస్తున్నాయని అందుకే కార్మిక చట్టాలలో మార్పులు తెచ్చారని ఇది కార్మికులు అందరూ గ్రహించాలని కోరారు ఈ విధానాల వల్ల పర్మనెంట్ ఉద్యోగులకు ఎక్కువగా నష్టం జరుగుతుందని గుర్తించాలని వారు వెల్లడించారు కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి చట్టాలు మార్చినా ఎక్కడైనా పని చేసుకుని బతుకుగలరని కానీ పర్మనెంట్ సెక్టార్లపైనే కేంద్రం దెబ్బతీయడంతో దేశ ప్రజల్లో చదువుకోవడం పై నిరాశక్తితో ఏర్పడుతున్నదని అన్నారు టెక్నాలజీ పెరిగి విజ్ఞానవంతులుగా మారుతున్న సమయంలో దానివల్ల ప్రయోజనం లేదని తెలియజేయడానికి వారు ఏమాత్రం అభివృద్ధిలోకి రాకుండా సంపాదించుకోకుండా ఉండడానికే ఇలాంటి చట్టాలు చేస్తున్నారని దుయ్యబట్టారు ఈసారి పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక సమ్మె విజయవంతం చేసుకునే బాధ్యత ఐ ఎన్ టి యు సి తీసుకున్నదని అన్నారు ఈ నెల రోజులపాటు వివిధ మార్గాలలో నిరసన కార్యక్రమాలు కరపత్రాల పంపిణీ గేట్ మీటింగ్లు తదితర పోరాట రూపాలను అవలంబిస్తామని శాంతియుతంగా ఉద్యమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు విజయ మోహన్ చిలుక శంకర్ నాంసాని శంకర్ లక్ష్మారెడ్డి ఆర్ లక్ష్మణ్ వైకుంఠం సంధినేని గోపాలరావు బాలయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశానికి హాజరుకాని మిగతా యూనియన్లు కూడా కలుపుకుపోతామని అన్నారు బి ఎం ఎస్ మినహా అన్ని యూనియన్లు ఈ సమయకు మద్దతిస్తున్నాయని బాబర్ తెలిపారు ఈసారి ఎన్టిపిసి సింగరేణి ఆర్ ఎఫ్ సి ఎల్ కేసో రామ్ అన్ని ఫ్యాక్టరీలో ఒకరోజు సమ్మె తప్పదని అన్నారు.

# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి..



**అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత..**

**చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి..**

**అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**

మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు- పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డిఆర్ డిఎ,,పిడి పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు,40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు.గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.



**చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి..**

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, %వఅవవసతీుఎ%, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు %ఎవ% రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ %వవ% రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని సమస్యలపై నేరుగా నన్నుకలువవచ్చు-ప్రభుత్వ విప్ అడ్లూరి






**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

రైతులకు ఏమైనా సమస్యలు వస్తే నేరుగా నన్ను కలవాలని ,నేను మీ అందరివాణ్ణి మీరు గెలిపిస్తేనే గెలిచాను, కిందనుంచి వచ్చాను మీ కోసం కిందనే నడుస్తానని,ఆరుగాలం పండించిన ధాన్యాన్ని వెంటదివెంట కొనుగోలు చేయాలని అధికారులకు సూచించామని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన సంఘ భవనం మరియు గోదాములను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ ఎంపిపి శ్రీనివాసరావు మరియు మండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర ప్రయివేటు బ్యాంకుల్లో ఎలగైతే డిపాజిట్లు చేస్తారో అలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో నడుస్తున్న ఈ వ్యవసాయ సహకార సంఘంలో డిపాజిట్లు చేయాలని, నేను మీ అందరి వాడని,మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని ధాన్యం కొనుగోలు విషయంలో గత ప్రభుత్వంలో మాదిరిగా తప్ప తాలు పేరిట నిబంధనలు పెట్టడం లేదని,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకోవాలనిదళారులు చేతిలో ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని నియోజకవర్గంలో మొదట పైలెట్ గా ఎండపల్లి ,మరియు పాతగూడూర్ లలో మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 100% కంప్లీట్ చేసేలా శ్రీనివాసరావు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోపి ఏ సి ఎస్ చైర్మన్ గోలి రత్నాకర్,సంఘ సభ్యులు,తాసిల్దార్ శేఖర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి,తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ ,తాజా మాజీ ఉప సర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి ,బండెల ఉదయ్ గౌడ్, గంధ్ర శ్రీకాంత్ రావు మేరుగు నరేష్ గౌడ్,శశి,రవి,నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనే ఉప సంహరించుకోవాలి...






**ఖమ్మం మస్జిద్ ఎ ఆయేషా ప్రెసిడెంట్ (సదర్)**

షేక్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ..ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18( అక్షరంన్యూస్)

వక్ఫ్ సవరణ చట్టం 2025 ను కేంద్రప్రభుత్వం తక్షణమే ఉప సంహరించుకోవాలని, కోరుతూ.. ఖమ్మం లోని మమతా రోడ్ మధురా నగర్ ప్రాంతంలో గల మస్జిద్ ఎ ఆయేషా ప్రెసిడెంట్ (సదర్) షేక్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో.. శుక్రవారం నమాజు అనంతరం శాంతి ర్యాలీ దువా చేశారు.. కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీం న్యాయస్థానానికి శాంతి ఆలోచన ద్వారా ముస్లిం సమాజానికి నష్టం వాటిళ్ళ కుండా చూడాలని ఆ అల్లాహ్ ను దువా ద్వారా కోరారు..రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం, అని, వక్ఫ్ కు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని, ఇది అశాస్త్రియం అని ఆయన విమర్శించారు..దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పెద్ద తప్పిదం చేసిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకున్న వక్ఫ్ చట్ట సవరణ ముస్లిం సమాజం కు , దేశ రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి తీరని నష్టానికి గురి చేస్తోందని వారు దుయ్యబట్టారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్ట విరుద్ధమని వారు విమర్శించారు.. ఇది ఆర్టికల్ 14 , 25 26 29 కు వ్యతిరేకం అని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా లిమిటేషన్ ఆక్ట్ చేర్చడంను తప్పు పట్టారు. అనంతరం ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం ఈ అంశంపై ప్రణాళికబద్ధంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ శాంతి ర్యాలీలో ప్ల కార్డులు చేతబూని జరిగిన కార్యక్రమంలో సయ్యద్ ఖదీర్, హిదాయతుల్లా సాహెబ్, ముఫ్తీ తాహేర్, మహమ్మద్ తౌసిఫ్, మహమ్మద్ రహిముద్దీన్, జానిపాషా, అర్షద్ , హుస్సేన్, వసీం, షాబుద్దిన్, హాబీబ్, మొయినుద్దీన్ సలీం పాషా, ఇమామ్

## డిమాండ్ కు తగ్గట్టు ప్యాడి క్లీనర్లు కరువు.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 18(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో డిమాండ్ కు తగ్గట్టు ప్యాడి క్లీనర్లు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యాక్యూమ్ క్లీనర్ ఒకటి ఉన్న దానిలో వడ్లు పడితే రైతులకు వెన్ను నొప్పి వస్తుందని చెప్పటంతో దానిని పక్కకు పెట్టారు. ప్రస్తుతం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో ఆధునిక ప్యాడి క్లీనర్లు రెండు ఉన్నాయి. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఇంకా 5 ప్యాడి క్లీనర్లు తెప్పిస్తే రైతులకు సరిపోయే పరిస్థితి ఉంటుంది. ఇంకా వివిధ గ్రామాల నుండి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కు పెద్ద ఎత్తున వడ్లు వచ్చే అవకాశాలు ఇంకా 20 రోజుల వరకు ఉంటుందని అన్నారు.ఒకవైపు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెప్తుంది. ఆధునికంగా ఎయిర్ పైప్ ద్వారా వడ్లు పట్టే మిషిన్లు రైతులకు అనుకూలంగా ఉంటాయని రైతులు తెలపడం జరుగుతుంది. కావున బిఎస్పి పార్టీ పక్షాన వెంటనే 5 ప్యాడ్ క్లీనర్లు,2, ఎయిర్ పైప్ ప్యాడి క్లీనర్లు మార్కెట్ కమిటీ పాలకవర్గం వెంటనే తెప్పించాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ రైతుల పక్షాన కోరారు.

## మీనాక్షి నటరాజన్ ని కలిసిన రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్) ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్


## ఒక్క గింజ ఎక్కువ జోకిన సహించబోము ఎమ్మెల్యే



**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్)**

గతంలో పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్న దళారులు తరుగు పేరుతో కొనుగోలు కేంద్రాలలో ఒక గింజ ఎక్కువ జోకిన సహించబోమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు రైతును ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా చూసుకునే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని ఉప్పరపల్లె గోపరపల్లి హరిపురం కొలానూర్ నాంసానిపల్లి లంబడి తండా. ఓదెల జీలకుంట గ్రామాలలో ఐకెపి మరియు సహకార సంఘంగాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు ఏ ఒక రైతు కు కటింగ్ పేరుతో ఇబ్బంది పెట్టిన సెంటర్ నడిపే వాళ్ళది బాధ్యతాన్ని అన్నారు . కొనుగోలు చేసే కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి కాంటాలు అయిన తర్వాత తక్ పట్టీలను పొంది రైతులు అధైర్యం గా ఉండవచ్చని, 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. అదేవిధంగా అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని అండగా మేము ఉన్నామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు రాహుల్ గౌడ్ నాయకులు ఆకుల మహేందర్ గోపు నారాయణరెడ్డి బైరి రవి గౌడ్ సామ శంకర్ గుండేటి ఐలయ్య యాదవ్ పిట్టల రవికుమార్ చీకట్ల మొండయ్య పడాల రాజు. గట్టు యాదవ్ ఈరవేన శంకర్ గంగిశెట్టి ప్రభాకర్ గడిగొప్పుల సంతోష్ బోడ కుంటి చిన్నస్వామి బోడ కుంటి శంకర్ అంబాల కొమురయ్య కట్కూరి సమ్మిరెడ్డి రాగిడి రవీందర్ రెడ్డి రెడ్డి రజనీకాంత్ డాక్టర్ రాజన్న ఐకెపి ఎపిఎం లతా మల్లేశ్వరి సి సి రాజకుమారి. భవాని మరియు వంగ శ్రీనివాస్ తోపాటు గూగులోతు పరిష గుగులోతు నిమ్మ నాయక్ దొడ్డి శంకర్ రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు

## గ్యాస్ ప్రమాదాల పట్ల ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలి -అగ్నిమాపక అధికారులు.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 18(అక్షరం న్యూస్ )**

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా హుస్నాబాద్ ఫైర్ స్టేషన్ ఇన్చార్జి ఎస్ఎఫ్ఓ పరమేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం వాయుపుత్ర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ ప్రమాదాల పట్ల గ్యాస్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచించారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద గ్యాస్, అగ్ని ప్ర మాదాలను అరికట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రదర్శన చేసి చూపించారు.అగ్ని ప్రమాదాలే కాకుండా ఏదైనా విపత్తులు సంభవించినప్పుడు 101 కి సమాచారం అందించాలని కోరారు అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ




## విద్యార్థి ఉద్యమాల సారథి ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్

వైరా : భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను 2025 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలోనీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దొంతిబోయిన వెంకటేష్ తెలియజేశారు. నాయకులతో కలసి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతిబోయిన వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ ఎఫ్ ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమ్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది. విద్యా రంగంలో కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపింస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు.

ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం- 2020 తీసుకువస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండిరగ్ స్కాలర్షిప్స్ ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని నిరంతరం పోరాడుతుందన్నారు. కేవలం పోరాటాలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని ఖమ్మంలో వరదలు వచ్చిన సందర్భంలో వాలంటీర్లుగా సేవలు అందించింది. కరోనా సందర్బంలో రెడ్ వాలంటీర్ల పేరుతో ఐసోలేషన్ కేంద్రాలలో సేవలు అందించింది. కరోనా బాధితులకు భోజనాలు అందించి సేవ కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు, అనేక అంశాలపై అవగాహన సదస్సులు, మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్టులు, రక్తదాన శిబిరాలు, శ్రమదానాలను నిర్వహిస్తుంది. విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయోద్యమ వీరుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సెమినార్లు, బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. శ్రమ సంస్కృతి లో భాగంగా కార్మికుల, వ్యవసాయ కార్మిక, రైతాంగ పోరాటాలలోనూ పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుంది. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని, కులనిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిరక్షణకై పాటుపడుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలసి జయప్రదం చేయాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి జెమినీ అశోక్, జిఎంపిఎస్ నాయకులు దొంతిబోయిన నాగేశ్వరరావు గిరిజన సంఘం నాయకులు బాలాజీ కార్మిక సంఘ నాయకులు రాములు, లోకేష్ , శ్రీకాంత్ రెడ్డి ప్రజాసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌ని కలిసిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18/ వైరా (అక్షరంన్యూస్)**
హైదరాబాద్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

# చివరి క్షణాల్లో కూడా శత్రువులను క్షమించిన యేసు క్రీస్తు అందరికి ఆదర్శం...

**బేతేలు చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 ( అక్షరంన్యూస్ )**
శిలువ పై ఉన్న చివరి క్షణాల్లో కూడా శత్రువులను సైతం క్షమించి తన ప్రేమతత్వాన్ని చాటిన ఏసుక్రీస్తు జీవితం ప్రజలందరికీ ఆదర్శమని ఏలువారిగూడెం బేతేలు ప్రార్థన మందిరం పాస్టర్ నందిగామ అమృత రెడ్డి అన్నారు. మండల పరిధిలో తిరుమలాయపాలెం పిండిప్రోలు సుబ్లేడు మాదిరి పురం బీరోలు కాకరవాయి ఏలూవారి గూడెం గోపాలపురం మేడిదపల్లి కొక్కిరేణి గోపాలపురం పలు గ్రామాల్లో సిఎస్ఐ ఆర్ సి ఎం మేడగది బేతేలు ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతేలు ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ,శత్రువుల పట్ల క్షమా హృదయం కలిగి తన బోధనలతో ప్రజలను మంచి వైపు నడిపించారాని తెలిపారు. మనుషుల మధ్య సామరస్యం ఉండాలని,త్యాగనిత కలిగి ఉండాలని,తోటివారికి నిస్వార్థ సేవ చేయాలనే క్రీస్తు బోధనలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పాస్టర్ అమృత రెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే ని పురస్కరించుకుని క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో తెల్లవారుజాము నుండి ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో క్రైస్తవులు పురవీధుల్లో సిలువ మార్గం నిర్వహించారు. శిలువ వేసిన సమయంలో ఏసు ప్రభువు చెప్పిన ఏడు మాటలను ధ్యానం, ప్రార్థన సందేశాలను క్రైస్తవ మందిరంలో పంచుకున్నామని అమృత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలివారిగూడెం బేతేలు చర్చి



పాస్టర్ అమృత రెడ్డి సిస్టర్ ఉమా గ్రే స్, పాల్ రెడ్డి, ఆమోతి రెడ్డి, యోనా రెడ్డి, సంపత్ రెడ్డి, శాంత కుమార్, షద్రక్ స్టీఫెన్ కాలేబ్ అవరోణ్ పవన్ నిఖిల్ డేవిడ్ రాజు ఏలు వారి గూడెం చర్చి సంఘ పెద్దలు తో పాటు తిరుమలయపాలెం సి ఎస్ ఐ చర్చి పాస్టర్ మెరుగు జార్జి, పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాశం రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్ , బీరోలు సి ఎస్ ఐ చర్చి పాస్టర్ బి సామేలు , కాకరవాయి సిఎస్ఐ చర్చి పాస్టర్ ప్రవీణ్, చౌటపల్లి చర్చి పాస్టర్ గిద్యోను , సుబ్లేడు సిఎస్ఐ చర్చి పాస్టర్ దత్తం రాజేష్, మేడిదపల్లి సి ఎస్ ఐ చర్చి పాస్టర్ జి రమేష్ , మాదిరిపురం చర్చి పాస్టర్ పరిమళరావు మేడ గది ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ జాన్ మత్తయి పాస్టర్ పప్పుల యోహాన్ పాస్టర్ టెంకటి ప్రకాశం సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపోజి చిరంజీవి పప్పుల మాణిక్యరావు తదితరు పాల్గొన్నారు.

# 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి. సగర్వంగా నిలిపింది గులాబీ జెండా

### 25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి

### రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి.సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అని 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా లక్ష్మినగర్ పట్టణ కమిటి సమావేశాన్ని స్దానిక మార్కండేయ కాలని లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజ లను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీ ఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకిరామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలిరావాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ లక్ష్మి నగర్ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, చల్లా రవీందర్ రెడ్డి , ఆడప శ్రీనివాస్, శ్రీ రామోజీ మహేష్ ,నారాయణదాసు మారుతి, రాచకొండ శ్రీనివాస్, గాలి లింగన్న ,కాగితం శ్రీనివాస్, గుర్రం పద్మ, మంజుల భాను, ఐల్ల నాగరాజు, బొడ్డు స్వామి ,నాగరాజు, సంజీవ్, సురేష్ కాగితం, గూటం కొమురయ్య, పాల్గొన్నారు

# జీసస్ యేసుక్రీస్తు బోధనలుశాంతి సందేశాలు..

## గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువను మోయుచున్న

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**
జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం ఈరోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాంతి సందేశాలుగా నిలిచిపోతాయని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ మత విశ్వాసపరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనల తో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్రైస్తవులతోపాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాధల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్ఫూర్తిదాయకంగా, ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగ రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోడుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవాను ప్రార్థించారని బైబిల్ చెపుతుందని తెలిపారు. 40 రోజులుపాటు దీక్షతో ఉన్నవారిని, ఈరోజు ఉపవాసం ఉండి ఈ కార్యక్రమం చేయుచున్న వారందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న మోదుగు ఆనందరావు, ఆదూ రి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, మరియు క్రైస్తవ మత విశ్వాస పరులు, పరిజన స్త్రీలు పురుషులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కొండకొడిమ. గ్రామంలో


# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా మండలం కొండకోడిమ కల్వరి గుట్టపై గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులతో, ఏసుప్రభు తన పరివారముతో కలవరి కొండపై ఉన్న విధానాన్ని , కన్నులకు కట్టినట్లుగా ప్రార్థనలతో నిర్వహించారు ప్రపంచము మొత్తము కొన యాడే ఈ యొక్క ప్రత్యేక ప్రార్థన మానవాళికి శాంతి సమాధానముల కోసమే ఏ పము ఎరుగని వ్యక్తి అందరికోసం మరణించటము ప్రత్యేక విషయముగా పేర్కొన్నారు. ఆయన మరణం ద్వారానే సర్వమానవాళికి పాపాల నుండి విముక్తి లభించినదని సర్వ మానవాళి శాంతి సమాధానాలతో వెలుగొందాలని అందరి కోసం ప్రాణం పెట్టిన గొప్ప వ్యక్తి ఏసుప్రభుఅని ప్రార్థనలో తెలియజేశారు. భక్తులు ప్రార్థనలతో పెద్ద ర్యాలీగా బహిరంగ ప్రార్థనలు చేస్తూ పాదయాత్ర చేస్తూ అనేక గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ప్రార్థనలతో కీర్తనలతో కొనియాడారు. జాకబ్ స్కూలు నిర్వాహకులు ఫాదర్ వరప్రసాద్, బ్రదర్, మాత్యూ, ప్రార్థనలు నడిపించినారునిర్వాహకులు సంఘ పెద్దలు ముత్తమాల ప్రసాద్, మాచర్ల రమేష్, ,దార జాకోబు, దార ప్రసాద్, చల్లా జోజీ,చల్ల రాధాకృష్ణ, అంతోటి. శ్రీను భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. అధ్యక్షులుగా మాజీ సర్పంచ్ ధారా వెంకట్ , అతిథులుగా రెబ్బవరం మాజీ సర్పంచి దాసరి దానేలు, దంతిబోయిన. శ్రీను, కొప్పుల వెంకటేశ్వరరావు, దొంతిబోయిన వీరభద్ర మల్ల. గోవింద రావు. లు దారా ప్రసాద్ చల్లా కమలాకర్ చల్లా దాసు ,గండమాల వంశీ దారా స్టాలిన్ ,ఎడ్ల బాబురావు ,రాయల తిరుపతిరావు మోచర్ల సాయి, బండికోలు జగదీష్ సాలె శ్రీను ,సాలె వెంకటరావు ,చల్లా వర్ధన్ వాడపల్లి రాజు, పిల్లం కోటి, దారా స్టాలిన్ సాంబత్తిన మరియదాసు, జేమ్స్, ,పంతులుగారు కారుమంచి జాను , అబ్రహం, ధార రమణ వాడపల్లి తులసమ్మ ,చల్ల సూరమ్మ ,ఎడ్ల బేబీ, దారా స్వాతి, జూపూడి అన్నమ్మ రాయల ఆరోగ్యం, కృష్ణ లీల ,మోదుగు చంటి పాల్గొన్నారు

# జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ఫ్రైడే...

## పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 / వైరా (అక్షరంన్యూస్ )**
గుడ్ ఫ్రైడే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం. ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని ఆయన అన్నారు.

# శాంతినగర్‌లో క్షణికావేశంలో భర్త ఆత్మహత్య

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:**
భార్యతో గొడవ పడి క్షణికావేశంలో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఎన్టిపిసిఎస్ఐ ఉదయ్కిరణ్ తెలిపారు.గోదావరిఖని సంతోష్ నగర్ కి చెందిన బండ మోహన్ తండ్రి పేరు ఐలయ్య 35 సంవత్సరాలు అనే వ్యక్తి రామగుండం మున్సిపాలిటీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ శాంతినగర్ ఎన్టిపిసి లో కిరాయి ఉంటున్నాడు. తేదీ 17. 4. 2025 రోజున రాత్రి సమయంలో మద్యం తాగి వచ్చి తన భార్య మహేశ్వరితో గొడవ పెట్టుకుని ఆమెను పిల్లలను కొట్టి తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకొని తాగిన మత్తులో క్షణికావేశంలో చున్నీతో సీలింగ్ కి ఉరి వేసుకొని చనిపోయినాడు . మృతుడికి ఒక కొడుకు శ్రీ దీక్షిత్ 12 సంవత్సరాలు శ్రీ బృంద పదకొండ సంవత్సరాలు సంతానం కలరు.మృతుడి అన్న బండ రవి ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం.. నలుగురు ఏపీ వాసులు మృతి




కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బొలెరో వాహనం అదుపుతప్పి వంతెనను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఏపీకి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా హిందూపురం వాసులు గొర్రెలను కొనుగోలు చేసేందుకు బొలెరో వాహనంలో కర్ణాటకకు వెళ్లారు. యాద్గిర్ జిల్లాలోని షాపూర్(%ంష్ఘుప్రజూబతీ%) వైపు వెళ్తుండగా.. మార్గం మధ్యలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దేవదుర్గ తాలూకాలోని అమరాపుర క్రాస్ సమీపంలోని వంతెనను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను నాగరాజు, సోమ, నాగభూషణ్, మురళిగా గుర్తించారు. ఈ ఘటనలో డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గబ్బూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బైడెన్ వల్లే జిమ్మీ కార్టర్ సంతోషంగా కన్నుమూశారు.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



మాజీ అధ్యక్షుడు జో బైడెన్)పై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ కంటే బైడెన్ పరిపాలన చాలా అధ్వానంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. అమెరికా చరిత్రలోనే బైడెన్‌ది చెత్త పరిపాలనగా అభివర్ణించారు. తన కంటే బైడెన్ చెత్త అధ్యక్షుడని తెలుసుకొని జిమ్మీ కార్టర్ సంతోషంగా కన్నుమూశారంటూ సంచలన వ్యాఖ్యాలు చేశారు.

వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలన చాలా భయంకరమైనది. వారు ఎన్నికల్లో మోసం చేయగలను. వారు చేయగలిగింది అంతే.. అసమర్థులు. ప్రజలకు ఏమీ చేయలేకపోయారు. దేశ చరిత్రలోనే ఆయనది అత్యంత చెత్త పరిపాలన. జిమ్మీ కార్టర్ కంటే దారుణం. అందుకే తన కంటే బైడెన్ చెత్త అధ్యక్షుడని తెలుసుకొని జిమ్మీ కార్టర్ సంతోషంగా కన్నుమూశారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన జిమ్మీ కార్టర్(100) గతేడాదని డిసెంబర్ 30న కన్నుమూసిన విషయం తెలిసిందే. 1977 నుంచి 1981 మధ్య డెమోక్రటిక్ పార్టీ తరఫున కార్టర్ అమెరికాకు 39వ అధ్యక్షుడిగా పని చేశారు. తన పదవీకాలంలో ప్రపంచ శాంతి కోసం ఆయన కృషి చేశారు. 1979లో ఈజిప్ట్, ఇజ్రాయెల్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించారు. చైనాతో దౌత్యపరమైన సంబంధాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు అమెరికా విదేశాంగ విధానంలో మానవ హక్కులకు ప్రాధాన్యం కల్పించారు. 1980 ఎన్నికల్లో ఆయన ఓడిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రపంచ శాంతికి కృషి చేశారు. దీంతో 2002లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.


## కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరపాలి.. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి: కేటీఆర్



హైదరాబాద్: ప్రధాని మోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. పర్యావరణంపై ప్రధానిగా తన చిత్తశుద్ధి, బాధ్యతను నిరూపించుకోవాల్సిన సమయం ఇది. కంచగచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపి కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. హెచ్‌సీయూలో జరిగిన విధ్వంసం విషయంలో మోదీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. హెచ్‌సీయూలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసంపై ప్రధాని మోదీ మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం. కాంగ్రెస్ చేసిన ఆర్థిక మోసంపై ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సీబీఐ, ఆర్బీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐఓలకు ఆధారాలతో సహా తెలియజేశాం. ఆర్థిక అవకతవకలు జరిగినట్టు కేంద్ర సాధికార కమిటీ కూడా నిర్ధారించింది. స్వతంత్ర విచారణ చేయాలని కేంద్ర సాధికార కమిటీ సూచించింది. ఆర్థిక అక్రమాలపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి.

నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. నిస్సిగ్గుగా, అక్రమంగా పర్యావరణ విధ్వంసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను ప్రజల ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉంది. కంచ గచ్చిబౌలిలో రూ.10 వేల కోట్ల ఆర్థిక అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలి. ప్రధానిగా పర్యావరణ పరిరక్షణ, నిర్వహణపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కాదని, కుమ్మక్కు రాజకీయాలు చేయడం లేదని నిరూపించుకోవాలి.

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు.. గర్వించదగ్గ క్షణం అన్న ప్రధాని మోదీ



భారతీయులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతకు యునెస్కో గుర్తింపు లభించింది. భగవద్గీత తో పాటు భరతముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా ఈ గుర్తించి వరించింది. భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి చారిత్రాత్మక గుర్తింపుగా వీటికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు దక్కింది. ఈ విషయంపై ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రాన్ని చేర్చడం మన గొప్ప సంస్కృతి, జ్ఞానానికి దక్కిన గుర్తింపు' అని ప్రధాని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# సీటీ స్కాన్‌తో క్యాన్సర్!

### వయసు ఎంత తక్కువైతే ముప్పు అంత ఎక్కువ తాజా అధ్యయనం హెచ్చరిక



ఈస్ట్ ఆంగ్లియా (యూకే): మానవ శరీరంలో క్యాన్సర్‌ను కనుగొనడానికి సీటీ స్కాన్ నిర్వహిస్తారు. కానీ సీటీ స్కాన్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉన్న వారికి సైతం క్యాన్సర్ వచ్చే ప్రమాదమున్నదని తాజా అధ్యయనం వెల్లడించింది. ఆధునిక వైద్య పరిజ్ఞానంలో సీటీ స్కాన్ అనేది ఎంతో కీలకంగా మారిన సంగతి తెలిసిందే. సీటీ స్కాన్ చేయడం ద్వారా శరీరంలోని రుగ్మతలను వేగంగా, సమగ్రంగా తెలుసుకొనే అవకాశం కలుగుతుంది. డాక్టర్లకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారింది. అయితే ఈ పరిజ్ఞానంపై అధికంగా ఆధారపడటం ప్రమాదకరం కావచ్చని ఈ అధ్యయనం హెచ్చరించింది. జామా ఇంటర్నల్ మెడిసిన్ పత్రికలో ఈ వివరాలు ప్రచురించారు.

ఇదే రీతిలో కొనసాగితే.. అమెరికాలో 2023లో నిర్వహించిన సీటీ స్కాన్‌ల కారణంగా లక్ష క్యాన్సర్ కేసులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నదని ఆ అధ్యయనం హెచ్చరించింది. సీటీ స్కానింగ్‌ల రేటు ఇప్పుడున్న రీతిలోనే కొనసాగితే.. కేవలం సీటీ స్కాన్‌ల కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఐదు శాతం క్యాన్సర్ కేసులు పెరగవచ్చని తెలిపింది. ఇది ఆందోళనకరమని పేర్కొంది. అమెరికాలో గత పదేండ్ల కాలంలో సీటీ స్కాన్‌ల సంఖ్య 30 శాతం పెరిగిందని తెలిపింది. ఒకేఒక్కసారి సీటీ స్కాన్ చేయడం వల్ల ముప్పు చాలా తక్కువగా ఉండవచ్చు తప్ప అసలు లేకుండా పోయే అవకాశం లేదని పేర్కొంది. రోగి ఎంత తక్కువ వయస్సువారైతే ముప్పు అంత అధికంగా ఉంటుందని తెలిపింది. సాధారణంగా వైద్యులు చిన్న పిల్లలకు సీటీ స్కాన్‌ను సిఫారసు చేయరు. 90 శాతం వరకు సీటీ స్కాన్‌లు వయోజనులపైనే జరుగుతున్న నేపథ్యంలో వారికే ముప్పు అధికంగా ఉంటుందని తెలిపింది.

ఆ క్యాన్సర్ల ముప్పు.. సీటీ స్కాన్ వల్ల ఊపిరితిత్తులు, పెద్ద పేగు, మూత్రాశయానికి క్యాన్సర్ సోకవచ్చని, లుకేమియా రావచ్చని, మహిళలకు రొమ్ము క్యాన్సర్ ముప్పు ఉంటుందని ఆ అధ్యయనం వెల్లడించింది. ఇదే అంశంపై 2009లో జరిగిన ఒక విశ్లేషణలో సీటీ స్కాన్‌ల వల్ల 29 వేల క్యాన్సర్ కేసులు నమోదు కావచ్చని అంచనా వేశారు. కానీ తాజా అంచనా అంతకు మూడు రెట్లు ఉండటం ఆందోళనకరం. పరిస్థితి ఇలాగే కొనసాగితే మద్యం, అధిక బరువు వల్ల ఎదురయ్యే ముప్పుతో సమానంగా సీటీ స్కాన్ బాధితులు కూడా ఉండవచ్చని అంచనా వేసింది. శరీరంలోని ఏ భాగాన్ని స్కాన్ చేసినా ఒకే విధమైన ముప్పు ఉండకపోవచ్చునని, ఉదరం, కటి భాగాన్ని సీటీ స్కాన్ చేయడం వల్ల మాత్రం భవిష్యత్తులో క్యాన్సర్ సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపింది. ఏడాది లోపు పిల్లల తలను సీటీ స్కాన్ చేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది.అవసరమైతే తప్ప సీటీ స్కాన్ వద్దు..సీటీ స్కాన్ వల్ల క్యాన్సర్ ముప్పు ఉన్నప్పటికీ ప్రాణాలు కాపాడటంలో ఆ పరిజ్ఞానం కీలకమని వైద్యులు పేర్కొంటున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో రోగ నిర్ధారణకు సీటీ స్కాన్ దోహదపడుతుందని అంటున్నారు. తాజా హెచ్చరికల నేపథ్యంలో ఇకపై అవసరమైతే తప్ప వైద్యులు సీటీ స్కాన్‌ను సిఫారసు చేయకపోవడం మంచిదని ఆ అధ్యయనం సూచించింది. మరోవైపు సీటీ స్కాన్‌లు క్యాన్సర్ కారకాలని ఈ అధ్యయనం రుజువు చేయలేదని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ అధ్యయనంలోని అంచనాలన్నీ 'రిస్క్ మాడల్స్'పై ఆధారపడినవి తప్ప ప్రత్యక్ష ఆధారాలు కాదని అంటున్నారు. రేడియేషన్ వల్ల క్యాన్సర్ రావచ్చన్నది కొత్త ఆవిష్కరణ కాదని, ఆ ముప్పు మొదటి నుంచీ ఉన్నదని పేర్కొన్నారు.

# ఇడియట్ మాటలు మాట్లాడకు!

### ఇసుక రవాణాకు ఎందుకు అనుమతివ్వట్లే? రిటైర్మెంట్ టైంలో సస్పెండ్ కాకుండా చూస్కో చిన్నగూడూరు తహసీల్దార్‌పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆగ్రహం 'నేనూ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్‌నే..నాదీ కలెక్టర్ ర్యాంకే' అంటూ దౌర్జన్యం




ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అధికారులపై నోరుపారేసుకున్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు, మరిపెడలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అధికారులపై తీవ్రపదజాలాన్ని ఉపయోగించారు. చిన్నగూడూరు మండలం విస్సంపెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి హాజరైన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ తహసీల్దార్‌తో మాట్లాడుతూ.. ఇసుక రవాణా అనుమతులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇడియట్ మాటలు మాట్లాడకు.. ఇసుక రవాణాకు అనుమతించడంలేదు ఎందుకు? ప్రభుత్వ విప్‌ను, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌ను, నాదీ కలెక్టర్ ర్యాంకే, ఇసుక రవాణాకు టోకెన్ సిస్టం పెట్టి ప్రభుత్వ పనులకు తక్షణమే అనుమతించండి. రిటైర్మెంట్ సమయంలో సస్పెండ్ కాకుండా చూసుకోండి. రాత్రీపగలు తేడా లేకుండా ఆకేరు ఇసుకను దొంగలపాలు చేస్తున్నరు. ఈ పాపం మీదే. పోలీస్, రెవెన్యూ శాఖ సమన్వయంతో పనిచేయండి' అంటూ హెచ్చరించారు.

ఎవరూ నా మాట వినడం లేదు.. మరిపెడ మండలం గిరిపురంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో కలెక్టర్ ముందే ఎమ్మెల్యే అధికారులపై అసహనం వ్యక్తంచేశారు. 'నియోజకవర్గంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎస్సైలు, కార్యదర్శులు ఎవరూ నా మాట వినడం లేదు. నా పదవి ఇప్పుడే అయిపోదు. అధికారులు ఉద్యోగాలు చేయడం ఇష్టం లేకుంటే రాజీనామా చేసి వ్యాపారాలు చేసుకోండి' అని హెచ్చరించారు. అధికారులు ఉద్యోగాలకు వచ్చామా?, పోయామా? అన్నట్టు వ్యహరించడం సరికాదని అన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా అధికారులు కట్టడి చేయడం లేదని మండిపడ్డారు.


ట్రెసా ఖండన.. ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ చిన్నగూడూరు, మరిపెడ తహసీల్దార్లను దూషించడాన్ని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్, సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) జిల్లా అధ్యక్షుడు ఫిరోజ్, తహసీల్దార్ల అసోసియేషన్ నాయకులు సైదులు, భగవాన్‌రెడ్డి, నాగరాజు, సునీల్‌రెడ్డి, మహబూబ్ ఓ ప్రకటనలో ఖండించారు. జీవోను కాదని ఇసుక అనుమతులు ఇచ్చే అధికారం అధికారులకు లేదనే విషయం ఎమ్మెల్యే గ్రహించకుండా తహసీల్దార్లను దూషించడం తగదని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్న తహసీల్దార్లపై సభాముఖంగా అనుచిత వ్యాఖ్యలు చేసి, వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.

## ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ హాల్‌టికెట్లు.. 22 నుంచి ఇంజినీరింగ్ అడ్మిట్ కార్డులు




హైదరాబాద్: ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ ఎప్‌సెట్ కు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. శనివారం అగ్రికల్చర్, ఫార్మసీ హాల్ టికెట్లను విడుదల చేయనుంది. అదేవిధంగా ఇంజినీరింగ్ హాల్ టికెట్లను ఏప్రిల్ 22న ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి పరీక్ష తేదీ వరకు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించింది. అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్ష ఈ నెల 29, 30 తేదీల్లో జరుగనుంది. ఏప్రిల్ 29న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 12 గంటలకు వరకు రెండు సెషన్లలో పరీక్షను నిర్వహిస్తారు. ఇక ఈ నెల 30న ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. ఇంజినీరింగ్ పరీక్షను మే 2 నుంచి 4 వరకు నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 12 గంటలకు వరకు నిర్వహిస్తారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,19,420 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ ఎగ్జామ్‌కు 86,101 మంది, రెండు పరీక్షలకు 253 మంది దరఖాస్తు చేసున్నారు. వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఇన్ఫీ నారాయణమూర్తి మనవడికి రూ.3.3 కోట్ల డివిడెండ్




ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణమూర్తి మరోమారు హెడ్‌లైన్స్‌లో నిలిచారు. అందుకు కారణం ఆయన 17 నెలల మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి డివిడెండ్ రూపంలో రూ.3.3 కోట్లు అందుకోవడమే.దేశీయ అగ్రగామని ఐటీ సంస్థల్లో ఒకటైన ఇన్ఫోసిస్ 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దీంతో నారాయణమూర్తి మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి రూ.3.3 కోట్లు అందుకోనున్నాడు. చిన్న వయసులోనే ఏకాగ్రహ్‌కు రూ.కోట్లలో ఆదాయం లభించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఏకాగ్రహ్ రోహన్‌మూర్తి నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే రూ.240 కోట్ల (అప్పటి విలువ) విలువైన షేర్లను నారాయణమూర్తి బహుమతిగా రాసిచ్చారు. రోహన్ మూర్తికి 15లక్షల ఇన్ఫోసిస్ షేర్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇది కంపెనీలో మొత్తం విలువలో షేర్లు 0.04శాతం. తాతా గిఫ్ట్‌తో యంగ్ మిలియనీర్‌గా ఏకాగ్రహ్ అవతరించాడు. ఇక ఈ షేర్లకు గతేడాది రూ.7.35 కోట్ల డివిడెండ్ అందుకున్నాడు. ఈ ఏడాది రూ.3.3 కోట్లు అందుకోబోతున్నాడు. దీంతో ఇప్పటి వరకూ ఈ షేర్ల ద్వారా డివిడెండ్ రూపంలో ఈ చిన్నారి మొత్తం రూ. 10.65 కోట్లు సంపాదించాడు. ఏకాగ్రహ్ నవంబర్ 2023లో నారాయణమూర్తి- సుధామూర్తి దంపతుల కుమారుడు రోహన్‌మూర్తి, అపర్ణామూర్తికి జన్మించాడు. నారాయణమూర్తి-సుధామూర్తి దంపతులకు ఆయన మూడో మనవడు. అక్షతామూర్తి-యూకే ప్రధాని రిషి సునాక్ దంపతుల ఇద్దరు కుమార్తెలకు కూడా వీరే గ్రాండ్ పేరెంట్స్.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి...

**పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం... అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు... త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్...**
**గిరిజన ప్రాంత సమస్యలపై కమిటీ ఏర్పాటు... ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి...**
**ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది. ..రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**









ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)

గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవెన్యూ బుద్ద ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని ఎవరికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు ఉన్న పేదలకు నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్‌ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.

గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ

భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ...తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు

రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ , ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సా%శీ%స్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**
**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**
**నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)



భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇంచార్జ్ కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. చెరువు మాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 160, కొత్త కొత్తూరు గ్రామానికి సంబంధించి 28 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మండలంలోని సదాశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46 కు పైగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు -ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి.. -ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో**
**16వ డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)





ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ. 100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శరుస్థాపన చేరు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధతిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాుతూలి ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రులు మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరిమితితో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు.

## అధికారులు మొద్దు నిద్ర వీడాలి:మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, ఏప్రిల్ 18,అక్షరం న్యూస్:**

శుక్రవారం వర్షం ఈదురు గాలికి వికారాబాద్ మున్సిపల్ పరిధి కొత్తగడి సమీపంలో ట్రాక్టర్ పై వెళ్తున్న లిశేఖర్ రెడ్డి, వాజిద్ లపై రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న భారీ చెట్టు విరిగి పడి ఒకరికి వెన్నుపూసకు మరొకరికి తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో వికారాబాద్ లోని మెడిక్యూర్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లాబిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకుఆనంద్ హాస్పిటల్ కు చేరుకుని వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు అలాగే వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెట్లు విరిగిపడి మరణం సంభవించిన సంఘటనలు ఉన్నాయి, కొన్ని సందర్భాల్లో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడటం వల్ల కరెంట్ షాక్ తగిలి ప్రజలు మరణించారు. మరికొన్ని సందర్భాల్లో, రోడ్లపై చెట్లు విరిగిపడటం వల్ల ప్రమాదాలు జరిగి మరణాలు సంభవించాయి. ఇలా అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు తీవ్ర ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవిస్తుందని, నియోజకవర్గంలో చాలా ప్రదేశాలలో చెట్ల కొమ్మలు విద్యుత్? తీగలకు తాకుతూ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి, వీటిని వెంటనే తొలగించకుంటే వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉంది కాబట్టి ఎక్కడైతే చెట్ల కొమ్మలు వేలాడుతూ, విద్యుత్ తీగలకు తాకుతూ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయో వాటిని వెంటనే తొలగించాలన్నారు.

చాలా వయసు కలిగిన చెట్లు లేదా శిలీంధ్ర సంక్రమణ లేదా ఇతర కారణాల వల్ల వేర్లు కుళ్ళిపోయి బలహీనంగా తయారైన చెట్లు చిన్నపాటి గారికి కూలిపోయే స్థితిలో ఉంటాయి కాబట్టి అలాంటి చెట్లను కూడా గమనించి వెంటనే తొలగించాలి. ఇకనైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి రోడ్డు పక్కన ఉన్నటువంటి ప్రమాదకరమైన చెట్లను తొలగించాలి లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రధాన ప్రతిపక్షంగా, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా హెచ్చరిస్తున్నాట్లు తెలిపారు.

## తల్లాడలో నేడు విద్యుత్తుకు అంతరాయం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుం దని తల్లాడ విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.కావున.. సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు రైతులు ప్రజలు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లింగరాం తండా గ్రామ తాజా

### – మాజీ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 ( అక్షరంన్యూస్ )**

కూసుమంచి మండలం లింగరం తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి జంగాల అశోక్ – అనూషాల వివాహం రఘునాథపాలెం మండలం వి వెంకట పాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు లింగరాం తండా గ్రామ తాజా మాజీ సర్పంచ్ భానోత్ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వడిత్య బాలాజీ, బాలకృష్ణ , శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, వీరన్న, నాగేశ్వరరావు, రెడ్డి, పాల్గొన్నారు.

## నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ..మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయాల నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

## అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన.. టీడీజేఏసీ తెలంగాణ దివ్యాంగుల

### జాయింట్ యాక్షన్ కమిటీ కోర్ కమిటీ



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**

టీడీజేఏసీ తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కోర్ కమిటీ సమావేశం రఘునాథపాలెం రైతు వేదిక నందు జరిగినది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఆర్ డి ఎస్ ఫౌండర్ గద్దం రాంబాబు, టీడీ జేఏసీ స్టేట్ చైర్మన్ పి.వీ చలమయ్య విచ్చేసి కమిటీ యొక్క నియమ నిబంధనలు సంఘం దివ్యాంగులకు చేయవలసిన సేవా కార్యక్రమాలు అలాగే వారి హక్కులు ఎలా కాపాడుకోవాలి అన్న దానిపైన సమావేశం జరిగిందని తెలిపారు. అనంతరం స్థానిక సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై నరేష్ కి కమిటీని మర్యాదపూర్వకంగా పరిచయం చేసి దివ్యాంగుల సమస్యల పైన అన్ని విధా సహకరించాలని కోరారు. అదేవిధంగా మండల ఎంపీడీవో అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షులు అయినా తూముల రామకృష్ణా చారిని ఎంపీడీవో శాలువాతో సత్కరిస్తూ కమిటీ వారి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు దివ్యాంగులందరికీ పూర్తిస్థాయిలో అండదండలుగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ వారు మండల ముఖ్య సలహాదారులు ఎస్.కె. యాకూబ్ మియా అధ్యక్షులు తూములారామకృష్ణ చారి ఉపాధ్యక్షులు ఏ శివ లాల్ ప్రధాన కార్యదర్శి బిక్ష కార్యదర్శి మంగయ్య కోశాధికారి ఉపేంద్రయ్య ప్రచార కార్యదర్శి సాయికుమార్ డైరెక్టర్ పవన్ జి. వీరన్న, ఎస్ కె నాజియ పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి కరీంనగర్ ఏప్రిల్ 18 (అక్షరం న్యూస్ )**

శుక్రవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. చొప్పదండి ఆధ్వర్యంలో చొప్పదండి, భూపాలపట్నం, రుక్మాపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ వడ్లను శుద్ధి చేసి, ప్రభుత్వ గుర్తింపు పొందిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ మద్దతు ధరను పొందడానికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జ్ లక్ష్మణ చారి , అసిస్టెంట్ రిజిస్టర్ జమునా , సివిల్ సప్లై డీటీ ఉష , ఏఎంసీ అధ్యక్షులు కొత్తూరి మహేష్, ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం నీరజ , కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతి గౌడ్, సంఘ సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి,ఏఎంసీ సెక్రటరీ రాజేశ్వరి, శ్రవణ్ కుమార్, పలువురు రైతులు, హమాలీలు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నియోజకవర్గంలోని 39.వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పాదయాత్ర లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాదు రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు దొబ్బెల సౌజన్య, నగర మేయర్ పూను కోల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, వన్ టౌన్ ఇంచార్జ్ ఎండి ఖాదర్ బాబా, మాదూరి సైదారావు, కమర్తపు మురళి, చామకూరి వెంకన్న, అంజిరెడ్డి,ముక్తార్, పాకాల పాటి శేషగిరి, అశ్రీప్,సత్యనారాయణ, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హారిక నాయుడు, పొల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఈ దేశానికి మహాత్మా గాంధీ ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, అలాగే కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సమరయోధుల పోరాట కృషిని,త్యాగాన్ని, ప్రతి బూత్ లోని ప్రతి గడపకు చేర వేస్తూ, ఇప్పటి యువతరానికి రాజ్యాంగ పరిరక్షణ పై వివరిస్తూ, ఈనాడు బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వారు రాజ్యాంగ సూక్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తీరును ప్రజలకు వివరించారు, అదే విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత త్వరిత గతిన కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలును అసెంబ్లీలో తీర్మానించడం, తదుపరి పార్లమెంట్ కు పంపి, దేశానికి రోల్ మోడల్ గా మారిందని, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధాని గా చూడాలని అందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు, అదే విధంగా యాత్ర లో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.కె జానీ మియా, ఎస్.కె హిమాం,ఎస్.కె వసీం, మహిళ అధ్యక్షురాలు ఊరుకొండ చంద్రిక, వాణి, సౌమ్య, లక్ష్మి గౌరీ, రచ్చ రామారావు, రాంబాబు, సరిత, కళ్యాణి, నాగేశ్వరరావు, అబ్బాస్, గని బాయ్, పాలకుర్తి నాగేశ్వరరావు. రవికుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## యువతకు వాలీబాల్, బ్యాట్మెంటన్ కిట్టు అందజేత..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**

కొణిజర్ల మండలం ఉప్పలచలక గ్రామంలోని యువతకు అదే గ్రామానికి చెందిన జిల్లా బిజెపి నాయకుడు సోమ దరియాసింగ్ యువతను క్రీడల్లో చైతన్య పరిచేందుకు వాలీబాల్ మరియు బ్యాడ్మింటన్ కిట్టు అందజేశారు .ఈ సందర్భంగా సోమ దరియా సింగ్ మాట్లాడుతూ యువత స్టడీ తో పాటు క్రీడారంగంలో కూడా ముందంజలో ఉండాలని గ్రామాల్లో క్రీడను ప్రోత్సహించాలని క్రీడ ముందుగా గ్రామాల్లోనే మొదలైందని యువతకు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ చందు బానోతు రాంజీ, శ్రీను,నవీన్ పాల్గొన్నారు.

## సి సి రోడ్ పనులను పరిశీలించిన...మేయర్.



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో సిపి ఆఫీస్ ఎదురుగా ఉన్న బోసుబొమ్మ రోడ్డు రోడ్లపై నివాసం ఉన్న వారికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు పునరావాసం కల్పించాలని అన్నారు. అట్టి ఇండ్లను తొలగించి ఆ ప్రాంతంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పరిశీలించారు.రోడ్డుకు ఇరువైపులా రోడ్లపై ఉన్నటువంటి షాపుల పేర్ల బోర్డులను తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఖమ్మం నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు 30 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, ఏ ఈ తేజ తదితరులు ఉన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలి

**అఖిలపక్ష రాజకీయ పార్టీలు ముస్లిం మైనార్టీలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో నిరసన ర్యాలీ..**

**నూతన చట్టాలను తీసుకువచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్..**

**చట్టాలను రద్దు చేయకపోతే మరింత ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించిన..**

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 18 /వైరా (అక్షరంన్యూస్)**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విమర్శించారు. ఖమ్మం జిల్లా వైరా నియోజక వర్గ కేంద్రంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు ముస్లిం మైనార్టీలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు నిరసన ర్యాలీలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోసుకుంటుందని విమర్శించారు. ముస్లిం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను రద్దు చేయకపోతే మరింత ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బిజెపి వ్యతిరేక విధానాల వలన సామాన్యులు మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్ శీలం వెంకట నర్సిరెడ్డి ఏదినూరి సీతారాములు జైపాల్ సిపిఎం జిల్లా నాయకులు భూక్య వీరభద్రం బొంతు రాంబాబు సిపిఐ జిల్లా నాయకులు ఎర్రా బాబు గోపాలరావు బిఆర్ఎస్ నాయకులు మద్దెల రవి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కంకణాల అర్జున్ రావు , కట్ల సంతోష్, పనితి సైదులు ,ముస్లిం మైనార్టీల నాయకులు పాల్గొన్నారు..

# రోడ్డు పక్కన ముంజ కాయలు తింటే భలే రుచి... వేసవి దాహార్తి తీర్చే ముంజలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



గత రెండు మూడు రోజులుగా ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ నుంచి ఇంటికి వెళ్లే రోడ్డు పక్కన చెట్ల కింద ముంజ కాయలు కనిపిస్తున్నాయి వాటి చుట్టూ గుంపులుగా చేరి తాటి ముంజలు కొనుగోలు చేస్తున్నారు. వేసవికాలంలో దాహార్తి తీర్చే ఈ తాటి ముంజల కోసం జనం నిలబడుతుంటారు. వంద రూపాయలకు 12 ముంజలు ఇస్తున్నారు. లేత ముంజ కాయల నుంచి వచ్చే తియ్యటి కల్లు పెదాలకు అతుక్కుపోతుంటే ముంజకాయ తినడం గొప్ప అనుభూతిగా ఉంటుంది. ప్రకృతి ప్రసాదించిన ఈ గొప్ప వరమైన ముంజకాయలను వేసవికాలంలో ఇంటిల్లిపాది ఒకే చోట చేరి మధ్యాహ్నం తింటూ ఉంటారు. రామగుండం సమీపంలోని కుందనపల్లి తాటి చెట్ల నుంచి కోసుకొచ్చామని మల్కాపూర్ శాలపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. లేత ముంజ కాయలను తీస్తూ వారు కొనుగోలుదారులకు అందజేస్తున్నారు రోడ్డు పక్కనే ఉండడంతో బాటసారులు కార్లు మోటార్ సైకిల్ పై వెళ్లేవారు ఆగి మరి ఈ ముంజ కాయలు కొనుగోలు చేస్తున్నారు. ఈ సీజన్లోనే దొరికే ఈ ముంజకాయల కోసం జనం ఎదురు చూడడంతో అవి అమ్ముకునే వారికి కూడా ఉపాధి లభిస్తుంది. గ్రామాల్లో ముంజ కాయలు కొట్టి తీసుకొచ్చేవారు లేక అవి చెట్ల కిందనే పడి తాటి పండుగా మారుతుంటాయి వాటి నుంచి ఆంధ్రాలో తాటి బెల్లం తయారు చేస్తూ ఉంటారు.

# చిత్రోదయం

## గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా



వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌతేలా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఓక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కవైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.

## థగ్ లైఫ్ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదల




కమల్ హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో భారీ తారాగణంతో ఈ చిత్రం రూపొందుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం అందరినీ ఆకట్టు-కుంటోంది. ఈ పాటకు కమల్ హాసన్ లిరిక్స్ అందించారు. ఆయనతో పాటు- శింబు కూడా ఈ పాటలో చిందేశారు. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

## చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్

### గాయం కారణంగా టోర్నీకి దూరమైన గుర్జప్‌నీత్



చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్?నీత్ సింగ్?కు రిప్లేస్?మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్?ను చైన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్?లో మిగిలిన మ్యాచ్?లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్?లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్?లో మొత్తం 10మ్యాచ్?ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్?కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది.

బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్?ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్?ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్?సోల్డ్?గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్?నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్?కు మళ్లీ ఐపీఎల్ అడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్?మెంట్?లో బ్రెవిస్?ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్?లో ముంబయి ఇండియన్స్?ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్? జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్?లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్?లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్?లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్?కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్?ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!

# అర్జున్ సన్నాఫ్ వైజయంతి

### పాత కథకు కొత్త మెరుగులు




నిర్మాణంలో ఉండగానే చర్చనీయాంశమైన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్‌రామ్ సినిమా అనగానే మాస్ ఆడియన్స్ సినిమాపై ఆసక్తి చూపించడం సాధారణం. ఈ సినిమాలో ఆయనకు సీనియర్ నటి విజయశాంతి కూడా తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. పైగా తల్లీకొడుకుల నేపథ్య కథాంశంతో రూపొందిన ఈ సినిమాలో విజయశాంతి తనకు బాగా కలిసొచ్చిన పోలీసాఫీసర్ రోల్ చేశారు. కల్యాణ్‌రామ్ పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉంటుందని ప్రమోషన్స్‌లో మేకర్స్ తెలియజేశారు. కథలోకి వెళితే..వైజయంతి(విజయశాంతి) సిన్సియర్ ఐపీఎస్ ఆఫీస్. ఆమెకు ఒక్కకానొక్క కొడుకు అర్జున్(కల్యాణ్‌రామ్). అర్జున్‌ని ఎలాగైనా ఐపీఎస్ ఆఫీసర్‌గా చూడాలనేది వైజయంతి కల. అందుకు తగ్గట్టే తనను ఐపీఎస్ చదివిస్తుంది. ట్రైనింగ్ కోసం ఢిల్లీ పంపిస్తుంది. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకొని తిరిగిరావాల్సిన అర్జున్.. వెళ్లిన అయిదోరోజే తిరిగి వచ్చేస్తాడు. కారణం తన తండ్రి మరణం. నేవీ అధికారి అయిన తన తండ్రి సముద్రంలో ప్రమాదవశత్తూ మరణించాడని పోలీసులు చెబుతారు. నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు.. అదో హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్.. తన తండ్రిని చంపిన వ్యక్తులపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ.. అర్జున్‌ని వైజయంతి వారిస్తుంది. చట్టప్రకారం దోషులకు శిక్షపడేలా చేస్తానని, నువ్వు ఐపీఎస్ పూర్తి చేయాలని చెప్పి కొడుకుని మళ్లీ ట్రైనింగ్‌కి పంపించేస్తుంది. ఏడాది తర్వాత అర్జున్ శిక్షణ ముగించుకొని తిరిగొస్తాడు. తన తండ్రి కేసుకు సంబంధించిన జడ్జిమెంట్ ఆరోజే. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశత్తే జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుంచి బయటకొస్తూనే వైజయంతిని అవమానంగా మాట్లాడతారు. అన్యాయం ముందు చట్టం, న్యాయం ఓడిపోవడం కళ్లారా చూస్తాడు అర్జున్. తన కళ్లముందే తల్లిని అవమానిస్తుంటే భరించలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే హంతకుడ్ని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలో 41మందిని నరికి చంపేస్తాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు కంటిముందే హంతకుడుగా మారడం చూసిన వైజయంతి నిశ్చేష్టురాలైపోతుంది. గూండాగా మారిన కొడుకు మీదే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి విడదీసిన ఈ తల్లీబిడ్డలు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి సాధించిందేంటి? అన్నదే సినిమా కథ.భావోద్వేగాలతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్ ఇది. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి సినిమాను నడిపించిన విధానం బావుంది. హీరోను గూండాగా ఓపెన్ చేసి, తాను అలా మారడానికి గల కారణాన్ని హృద్యంగా చెప్పిన తీరు బావుంది. తండ్రిని చంపిన వారిపై పగతీర్చుకోవడం.. ఈ క్రమంలో కష్టాల్లోవున్న జనాలకు అండగా నిలవడం.. కథలో ప్రధానమైన అంశాలు ఈ రెండు అయితే.. వీటికి తోడు డ్రగ్స్‌ని, మాఫియాని కూడా లింక్ చేశాడు దర్శకుడు. ఒకడ్ని మించిన ఒకడ్ని విలన్‌గా పరిచయం చేసుకుంటూ.. ఒకడి తర్వాత ఒకడ్ని చంపుకుంటూ మొత్తంగా తెరంతా రక్తపాతాన్ని సృష్టించేశాడు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ బావున్నాయి. ఓ దశలో కథలోని ఎమోషన్‌ని యాక్షన్ డామినేట్ చేసిందా అనిపిస్తుంది.




# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది







### నటుడు మంచు మనోజ్ వెల్లడి


మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు.అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.

## విజయవాడలో కీర్తి సురేశ్ సందడి




విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. 'నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.

## బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచ్చాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాల్లో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

## ఐపీఎల్ గ్రౌండ్‌లో 'కెమెరా డాగ్'



ఈసారి ఐపీఎల్‌మాచ్‌ల్లో విభిన్నమైన ఆసక్తికరమైన విషయం కనిపించింది. మ్యాచ్ సమయంలో మైదానంలో ఉన్న ఆటగాళ్లే కాదు, ఒక అందమైన రోబోటిక్ కుక్క కూడా క్రికెట్ ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తోంది. అది సాధారణ శునకం కాదు, సాంకేతికత %d% కెమెరాతో కూడిన ప్రత్యేకమైన రోబోటిక్ డాగ్. ఈ రోబోటిక్ డాగ్ పరిగెత్తగలదు, దూకగలదు %d% దాని పాదాలతో హార్ట్ ఎమోజీ ని కూడా సృష్టించగలదు.రోబోటిక్ కెమెరా డాగ్‌కు సంబంధించిన వీడియోను %d% ఖాతాలో (గతంలో ట్విట్టర్) షేర్ చేశారు. ఈ వీడియోలో, ప్రముఖ కామెంటేటర్ డానీ మోరిసన్ ఈ కొత్త కెమెరా కుక్కను పరిచయం చేశారు. అక్కడ ఉన్న వాళ్లు కెమెరా కుక్కతో కలిసి సరదాగా గడిపారు, దానితో పాటు పరుగెత్తారు. ఆ కుక్క తన పాదాలతో 'హార్ట్ ఎమోజీ'ని సృష్టించగలదని కూడా ప్రూవ్ చేశారు. ఈ రోబోట్ శునకానికి గోధుమ రంగు చర్మం లాంటి పూతను అతికించారు. దాని ముఖం స్థానంలో ఒక కెమెరాను ఫిక్స్ చేశారు. గోప్రో లాంటి యాక్షన్ కెమెరా లాగా ఈ కెమెరా పని చేస్తుంది.

# సన్‌రైజర్స్ బౌలర్లు విఫలం



బ్యాటర్లు భారీ స్కోర్ చేయకుండా విఫలమై తక్కువ లక్ష్యం విధించగా దానిని కాపాడడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమై కీలకమైన మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. వికెట్లు తీయడానికి బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ఒక్క వికెట్ తీయకపోవడం గమనార్హం. కెప్టెన్ పాట్ కమిన్స్ 3 వికెట్లు తీసి విజృంభించినా ఫలితం లేకపోయింది. ఈషాన్ మలింగ్ రెండు వికెట్లు తీయగా.. హర్షల్ పటేల్ 1 వికెట్ పడగొట్టాడు. స్కోర్‌ను సమం చేసిన వేళ ఒక్క పరుగు కోసం ముంబై ఇండియన్స్ దాదాపు పది నిమిషాలు ఎదురుచూసింది. ఈషాన్ మలింగ్ వేసిన 17వ ఓవర్ అద్భుతంగా మారింది. ఆ ఓవర్‌లో రెండు వికెట్లు దక్కాయి. ఒక్క పరుగు తీసేందుకు హార్దిక్ పాండ్యా సిక్స్‌కు ప్రయత్నించగా అది ఇషాన్ కిషన్ చేతిలో పడింది. దీంతో పాండ్యా విన్నింగ్ షాట్ ఆడదామనే ఆశ తీరలేదు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్ నమన్ ఎల్‌బీడబ్ల్యూ కావడంతో ముంబై అభిమానులు షాక్‌కు గురయ్యారు. గెలుపు ముందర రెండు వికెట్లు ఏమిటని విస్తుపోయారు. ఒక్క పరుగు రాకపోవడమేమిటని పిచ్చిలేసిన తిలక్ వర్మ 18వ ఓవర్ తొలి బంతికే బ్యాట్‌ను ఉన్నఫళంగా తిప్పేసి వెనకకు పంపించాడు. దాంతో ఫోర్ లభించగా ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం దక్కింది. కాగా గత మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి అత్యధిక స్కోర్ ఛేజ్ చేసిన సన్‌రైజర్స్ మళ్లీ బోల్తా కొట్టింది. మరో సంచలన ప్రదర్శన ఉంటుందని యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూడగా ఆరెంజ్ ఆర్మీ పూర్తి నిరాశపర్చింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏమాత్రం పోరాటం చేయకుండా చేతులెత్తేశారు. బ్యాటింగ్‌లో బద్ధకం.. సత్తువ లేని బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన పోరులో 4 వికెట్ల తేడాతో నెగ్గి సొంత గడ్డపై ముంబై మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. టాపార్డర్లు బ్యాట్ ఝుళిపించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పవర్ ప్లేలో రికార్డు స్కోర్ చేసిన బ్యాటర్లు తడబడ్డారు. గత మ్యాచ్ సెంచరీవీరుడు అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. 28 బంతుల్లో 40 పరుగులు చేసి ఔటవగా.. ట్రావిస్ హెడ్ 28 పరుగులకే పరిమితమవగా.. ఇషాన్ కిషన్ 2 పరుగులకే ఔటవడంతో ఆరెంజ్ ఆర్మీకి భారీ దెబ్బ తగిలింది. నితీశ్ కుమార్ రెడ్డి (19) భారీ స్కోర్ చేయలేకపోగా.. హెన్రిచ్ క్లాసెన్ 37 పరుగులతో పర్వాలేదనిపించాడు. యువ బ్యాటర్ అనికెట్ వర్మ చివర్లో మెరుపులతో 18 పరుగులు చేయగా.. పాట్ కమిన్స్ (8) ఆఖర్లో సిక్స్‌తో ఇన్నింగ్స్ పూర్తి చేశాడు. తమ సొంత గడ్డపై ముంబై బౌలర్లు అద్భుతమైన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు.

# గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో దాసున్ షనక

**గుజరాత్ టీంలో కీలక మార్పు**



గుజరాత్ టైటాన్స్ తన స్క్వాడ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ఫిలిప్స్ గాయపడ్డాడు. ప్రసిధ్ కృష్ణ బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇషాన్ కిషన్ పరుగు కోసం ప్రయత్నించగా, రనౌట్ చేసే క్రమంలో తొడ కండరాలగాయానికి ఫిలిప్స్ గురయ్యాడు. దీంతో వెంటనే అతడిని డ్రెస్సింగ్ రూంకి తరలించి, చికిత్స అందించారు. ఆ తర్వాత గాయం తీవ్రత తెలియడంతో మెరుగైన చికిత్స కోసం తనని న్యూజిలాండ్ పంపించారు. ఈ సీజన్ లో గుజరాత్ తరఫున ఆడుతున్న ఫిలిప్స్ కు తుదిజట్టులో ఆడే అవకాశం రాలేదు. సన్ పై మాత్రం ఫీల్డింగ్ చేసి, అన్ లక్కీగా గాయపడ్డాడు. అతని స్థానంలో శ్రీలంకకు చెందిన మాజీ కెప్టెన్ దాసున్ షనకను గుజరాత్ టీమ్ తీసుకుంది. దీనికి ఐపీఎల్ మేనేజ్మెంట్ కూడా ఆమోదం తెలిపింది. ఐపీఎల్లో ఇప్పటివరకు మూడు జట్ల తరఫున ఫిలిప్స్ ప్రాతినిధ్యం వహించాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడినా, తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఇప్పటివరకు కేవలం 8 మ్యాచ్ లే ఆడాడు. ఇక గతేడాది మెగావేలంలో తనను గుజరాత్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్ లు ఆడినప్పటికీ, ఫిలిప్స్ కు తుదిజట్టులో చాన్స్ దొరకలేదు. గత చాంపియన్స్ ట్రోఫీలో ఫీల్డర్ గా అందరి దృష్టిని ఫిలిప్స్ ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఇక సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ గా గాయపడటంతో ఈ సీజన్ లో ఫిలిప్స్ ప్రస్థానం ముగిసినట్లయ్యింది. మరోవైపు షనకతో రూ. 75 లక్షలకు జీటీ ఒప్పందం చేసుకుంది. లంక ఆల్ రౌండర్ షనకకు ఆల్ రౌండర్ గా మంచి గుర్తింపు ఉంది. జాతీయ జట్టు తరఫున 102 టీ20 మ్యాచ్ ల్లో 5 అర్ధ సెంచరీలు చేయగా, 33 వికెట్లు తీశాడు. అలాగే 71 వన్డేలు, 6 టెస్టులు ఆడాడు. ఇక టీ20 ఫార్మాట్ లో జరిగిన ఆసియా కప్ 2022ను లంక గెలవడంతో సారథిగా షనక కీలకపాత్ర పోషించాడు.ఇక 2023లోనూ రీప్లేస్ మెంట్ గా షనక.. గుజరాత్ తరఫున ఆడాడు. ఆ సీజన్ లో కేన్ విలియమ్సన్ గాయపడటంతో అతని స్థానంలో షనకను తీసుకున్నారు. ఈ సీజన్ లో గుజరాత్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్ ల్లో నాలిగింటిలో గెలుపొంది, రెండింటిలో ఓడిపోయింది. దీంతో 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నెం. 2 పొజిషన్ లో ఉంది. 2022 లో చాంపియన్ గా నిలిచిన గుజరాత్,, తర్వాత ఏడాది రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఇక తర్వాతి మ్యాచ్ ను శనివారం అహ్మదాబాద్ లో టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్ తో గుజరాత్ ఆడనుంది. .

## హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్!

**పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే ఇంటిదారి!!**

2025 ఐపీఎల్‌లో సన్?రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన ఇంకా కొనసాగుతూనే ఉంది. రీసెంట్?గా పంజాబ్?పై విజయంతో ట్రాక్ ఎక్కిందనుకునే లోపే తాజాగా ముంబయితో మ్యాచ్?లో డీలా పడింది. దీంతో 7 మ్యాచ్?ల్లో కేవలం రెండు విజయాలతో పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్?కు చేరాలంటే ఇకపై మ్యాచ్?లన్నీ నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితిలో హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్! జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్? ఐపీఎల్ మధ్యలోనే భారత్ వీడి ఆస్ట్రేలియాకు వెళ్లిపోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కమిన్స్? భార్య సోషల్ మీడియాలోషేర్ చేసిన పోస్ట్? వైరల్ అవుతోంది. కమిన్స్? సతీమణి బెక్కీ కమిన్స్ ప్రస్తుతం భారత్?లో ఉంటూ సన్?రైజర్స్? టీమ్?ను ప్రోత్సహిస్తోంది. తాజాగా ఆమె ఇండియా?ను వీడిని వెళ్లిపోతున్నట్లు శుక్రవారం ఓ పోస్ట్ షేర్ చేసింది. 'గుడ్? బై ఇండియా. ఈ అందమైన దేశానికి రావడాన్ని ఎప్పుడూ ఇష్టపడతాం' అని పోస్ట్?కు క్యాప్షన్ రాసుకొచ్చింది. అయితే ఎయిర్?పోర్ట్?లో దిగిన ఈ ఫొటో?లో కమిన్స్? కూడా ఉన్నాడు. అంతేకాకుండా లగేజ్ కౌంటర్ వద్ద నిల్చొని ఉన్న కమిన్స్? ఫొటోను కూడా మరో పోస్ట్?లో షేర్ చేసింది. 'కమిన్స్ లగేజ్ ఎల్లప్పుడూ ఎక్కువగానే ఉంటుంది' అని క్యాప్షన్ జోడించింది. దీంతో భార్యతోపాటు కమిన్స్? కూడా ఐపీఎల్ మధ్యలోనే ఇండియా విడిచి వెళ్లిపోతున్నాడంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే సన్?రైజర్స్? అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.

# అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలన్నాను

**వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు**

**అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను**



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలు రచించడం, సరదా చర్యలతో ఉండటమే కాదు.. సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు కోపంగా కూడా ప్రవర్తిస్తాడన్న సంగతి తెలిసిందే. అందరిముందే వారిని గట్టిగా తిడుతూ కూడా కనిపిస్తుంటాడు. అలా 2024లో ఇంగ్లాండ్ తో టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో అతడు.. టీమ్ మేట్స్‌ను ఫ్రస్టేషన్‌తో అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డై తెగ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్న హిట్ మ్యాన్.. అలా ఎందుకు అన్నాడో వివరించాడు."మీరేమైనా గార్డెన్‌లో వాకింగ్ కు వచ్చారా.." అంటూ సహచర ఆటగాళ్లను తీవ్ర స్వరంతో మందలించాడు రోహిత్ శర్మ. దాని గురించి మాట్లాడుతూ.. "ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. అప్పుడు ఓవర్ ముగిసిన సమయంలో మా ఆటగాళ్లు.. ఏదో గార్డెన్ లో వాకింగ్‌కు వచ్చినట్లుగా ప్రశాంతంగా అటు ఇటు తిరుగుతున్నారు. ఒక్కరు కూడా పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా అస్సలు కనిపించలేదు. నేను స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్నాను. మ్యాచ్ ఎక్కడ చేజారిపోతుందేమోనని అనిపించింది. అది మాకు ఎంతో ముఖ్యమైన గేమ్. మేం గెలిచి తీరాల్సిన మ్యాచ్ అది. అందుకే ఈరోజు అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను. కానీ వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు. దీంతో రెండు మూడు ఓవర్లు చూశా. క్రికెట్ ఇలా ఆడకూడదు. అందుకే నాకు కోపం వచ్చింది. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను విడదీయాలని చెప్పాను. అలాంటి పరిస్థితుల్లో అందరూ కలిసి శ్రమిస్తేనే ఫలితం వస్తుంది. కానీ అప్పుడు మా వాళ్లంతా ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ అప్పుడు జరిగిన సంఘటనను వివరించాడు.ప్రస్తుతం రోహిత్ శర్మ.. ఐపీఎల్ 2025లో సరైన ప్రదర్శన చేయట్లేదు. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లలో 13.67 సగటుతో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. ఇక రీసెంట్ గా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో కూడా రోహిత్ భారీ స్కోర్ చేయలేకపోయాడు. 16 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఉన్నది కాసేపే అయినా తనదైన స్టైల్ లో దూకుడుగా అదిరిపోయే షాట్లు ఆడాడు. అందులో 3 సిక్సర్లు కూడా ఉన్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609